

### చంద్రబాబుకు ఇంటాబయటా

# స్టార్ కాంపెయినర్లే

***జనసేన, బిజెపి, కాంగ్రెస్‌లోనూ ఉన్నారు***
***అమరావతిలో బినామీలు ఉన్నట్లుగా..పార్టీల్లోనూ బినామీలు***
***నాకు మాత్రం ప్రజలే స్టార్ కాంపెయినర్లు***
***ఉరవకొండలో ఆసరా నిధుల పంపిణీలో సిఎం జగన్ విసుర్లు***

**అనంతపురం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** ఏమంచీ చేయని చంద్రబాబుకు స్టార్ కాంపెయినర్లు ఉన్నారని..తనకు అలాంటి వారు లేదరని, పైన దేవుడు కింద మీరు ఉన్నారని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. తను మంచిచేస్తున్నందున లబ్దిపొందుతున్న వారే తన స్టార్ కాంపెయినర్లని అన్నారు. ఉరవకొండలో వైఎస్ఆర్ అసరా నిధులకు బటన్ నొక్కే కార్యక్రమంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి సోదరి షర్మిల పై కూడా పరోక్ష విమర్శలు చేశారు. ఆమె చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్‌గా మారారని విమర్శలు గుప్పించారు. ఏపీలో చంద్రబాబుకు చాలా మంది స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారన్నారు. వారిలో బీజేపీలో కొంత మంది ఉన్నారని.. పక్క రాష్ట్రంలో ఉండే దత్తపుత్రుడు కూడా చంద్రబాబు స్టార్ క్యాంపెయినరేన్నారు. రాష్ట్రాన్ని చీల్చిన కాంగ్రెస్ పార్టీలోనూ కొత్తగా కొందరు స్టార్ క్యాంపెయినర్లు చంద్రబాబు కోసం చేరారని ఆరోపించారు. కాంగ్రెస్‌లో చేరింది ఆయన సోదరి షర్మిలనే కాబట్టి.. షర్మిలను ఉద్దేశించి చేసినవేనని స్పష్టమవుతోంది. పసుపు కమలాల మనుషులు బాబుకు స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారు.

2వ పేజీలో...



### రాహుల్ యాత్ర అసోంలో

# అడ్డగింత

***అడుగుడుగనా బారికేడ్లు ఏర్పాటు***
***గౌహతి సిటీలోకి రాకుండా నిషేధాజ్ఞలు***
***రాహుల్ నక్సల్స్ పంథా అనుసరిస్తున్నారు***
***మండిపడ్డ సిఎం హిమంత బిశ్వశర్మ***
***రాహుల్‌పై కేసు పెట్టాలని పోలీసులకు ఆదేశం***
***తన యాత్రతో బిజెపిలో భయం పట్టుకుందన్న రాహుల్***

గౌహతి,జనవరి 23 : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రను అస్సాం పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు గువాహటి నగరంలోకి ప్రవేశించకుండా సరిహద్దుల వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ దూసుకురావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సోమవారం మధ్యాహ్నం తర్వాత రాహుల్ యాత్ర అస్సాం నుంచి నాగాలాండ్‌లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. తిరిగి మంగళవారం ఉదయం ఇరు రాష్ట్రాల సరిహద్దుకు చేరుకున్న రాహుల్.. స్థానిక యువతతో సంభాషించారు. అక్కడి నుంచి గువాహటి నగరానికి బయల్దేరారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తమ యాత్ర మార్గాన్ని మార్చు కోవాలని అంతకుముందు అస్సాం ప్రభుత్వం ఆదేశించింది. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా గువాహటిలో యాత్రకు అనుమతించడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఉదయం వెల్లడించారు. నగర బైపాస్ మీదుగా వెళ్లాలని సూచించారు. కానీ, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గువాహటి చేరుకున్నారు. దీంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బారికేడ్లను దాటుకుని కార్యకర్తలు దూసుకొస్తుండగా పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో రాహుల్ గాంధీ అక్కడే ఉన్నారు. ఈ ఉద్రిక్తతలపై రాహుల్ మాట్లాడుతూ.. ఇదే మార్గంలో బజరంగ్ దళ్ యాత్ర చేపట్టింది. భాజపా చీఫ్ నడ్డాజీ ర్యాలీ నిర్వహించారు. అప్పుడు ఎలాంటి ఇబ్బందులు రాలేదు. ఇప్పుడు మాత్రం మాకు బారికేడ్లు పెట్టారు. మేం వాటిని మాత్రమే దాటాం. చట్టాన్ని అతిక్రమించలేదని అన్నారు. దీనిపై అస్సాం సీఎం హిమంత తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌పై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఇది మా సంస్కృతి కాదు. మాది శాంతియుత రాష్ట్రం. ఇలాంటి నక్సలైట్ వ్యూహాలకు మేం వ్యతిరేకం. ఘర్షణలు జరిగేలా కార్యకర్తలను రెచ్చగొట్టినందుకు

2వ పేజీలో...



2వ పేజీలో...

### మోదీ వేసిన

# బిగ్ బాంబ్

**హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్రం మరో ముందడుగు వేసింది. కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబ నేతృత్వంలో ఐదురుగు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. హోం, న్యాయ, గిరిజన, సామాజిక న్యాయ శాఖల కార్యదర్శులను కమిటీలో సభ్యులుగా నియమించింది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఎమ్మార్పీస్ అధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన మాదిగల విశ్వరూ సభకు మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ విన్నపాన్ని తెలుసుకున్న మోదీ.. తర్వాత తన ప్రసంగంలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని, ఎస్సీల్లోని వెనుకబడిన వర్గాల అవేదనను అర్థం చేసుకున్నామని ప్రకటించారు. ఈ సమయంలో మంద కృష్ణ మాదిగ కంటతడి పెట్టారు. మోదీని అలింగనం చేసుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రకటనతో తెలంగాణలో మాదిగల ఓట్లు బీజేపీకి పోలరైజ్ అవుతాయని విశ్లేషకులు అంచనా వేశారు. కానీ, ఎన్నికల తర్వాత ఫలితాలు ఇందుకు భిన్నంగా వచ్చాయి. మోదీ ప్రకటనను మాదిగలే విశ్వసించినట్లు కనిపించలేదు. ఈ ఎన్నికల్లో బీజేపీ సింగిల్ డిజిట్‌కే పరిమితమైంది.



### ఎన్నికల హామీలను అమలు

# చేస్తున్నాం

2వ పేజీలో...

***మేనిఫెస్టో కమిటీ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు***

**హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** ఎన్నికల ముందు ఒక మంచి మేనిఫెస్టో అందించగలిగామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మంత్రి అధ్యక్షతన టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో అన్నింటికంటే మంచి మేనిఫెస్టో ఇవ్వగలిగామన్నారు. మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలు ఇచ్చామని.. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేసే దిశగా అడుగులు వేశామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రెండో రోజు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఆరోగ్యశ్రీలో పది లక్షల ఆరోగ్య పథకాన్ని అందించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఎంతో విశ్వాసాన్ని చూపారన్నారు. ప్రతిపక్ష పార్టీ చేస్తున్న విమర్శలు చాలా తొందరపాటుగా ఉన్నాయని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నేరవేర్చుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హామీల అమలుపై సమీక్ష చేశామని.. వంద రోజుల్లో అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. వచ్చే నెల నుంచి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీ నేరవేరబోతుందన్నారు. కేసీఆర్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయ్యిందని విమర్శించారు. అందుకే హామీల్లో కాస్త జాప్యం నడుస్తోందన్నారు. నిరుద్యోగ భృతి మొదలుకుని డబుల్ బెడ్ రూంల వరకు అన్ని హామీలను బీఆర్ఎస్ విస్మరించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాదన్నారు.



2వ పేజీలో...

### మీరు కట్టిన రాజధాని..

# పోలవరం చూపిస్తారా ?

- అభివృద్ధి ఎక్కడో చూపితే అక్కడికే వస్తా
- నాతోపాటుమేధావులు, ప్రతిపక్షాలూ వస్తాయి
- వైవి సుబ్బారెడ్డికి సవాల్ విసిరిన షర్మిల
- శ్రీకాకుళం నుంచి జిల్లా పర్యటనలు ప్రారంభం
- బస్సులో ప్రయాణిస్తూ ప్రజలతో మమేకం

**శ్రీకాకుళం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపిస్తే వచ్చి చూడానికి తాను సిద్దంగా ఉన్నానని వైసిపికి కాంగ్రెస్ ఎపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. జిల్లా పర్యటనల్లో ఉన్న షర్మిల వైసీపీ నేతలకు ఘాటు రిప్లై ఇచ్చారు. వైవీ సుబ్బారెడ్డి చెప్పనట్టు చర్చకు తాను సిద్ధమని తనతోపాటు మేధావులు, ప్రతిపక్ష నేతలు వస్తారని టైం ప్లేస్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపై జగన్‌ను అన్నయ్యగారూ అని పిలుస్తానంటూ కామెంట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్‌గా నియమితురాలైన వైఎస్ షర్మిల జిల్లాల పర్యటన ప్రారంభించారు. సోమవారం ఆమె ప్రకటించినట్టుగానే ఎన్నికలకు ముందు ఆమె శ్రీకాకుళం జిల్లాల్లో పర్యటించి.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

### నల్లగండ బిఆర్ఎస్‌లో

# ముసలం..?



2వ పేజీలో...



***గుత్తా తీరుపై జగదీశ్ ఆగ్రహం***
***ఓటమికి కారణం ఆయనేనంటూ వ్యాఖ్యలు***
***రంగంలోకి దిగి సర్దిచెప్పిన కెటిఆర్***
***కొడుకు ఎంపి సీటు కోసం గుత్తా పట్టు***

**నల్లగొండ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** ఉమ్మడి నల్లగొండ బీఆర్ఎస్‌లో మెల్లగా ముసలం పుడుతోంది. మొన్నటి ఎన్నికల్లో సూర్యాపేట నుంచి మంత్రి జగదీష్ రెడ్డి ఒక్కరే గెలుపొందారు. దీంతో ఆయన ఇతర నేతలపై పెత్తనం చెలయిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మండలి ఛైర్మన్ గుత్తా సుకేందర్ రెడ్డి తీరుపైనా ఆయన వ్యాఖ్యలు చేయడంతో ఇప్పుడు సమస్య రాజుకుంది. ఆయన వల్లనే పార్టీ ఓడిందని వ్యాఖ్యలు చేశారు. అయితే దీనిపై గుత్తా కూడా గట్టిగానే సమాధానం ఇవ్వాలని అనుకున్నారు.

### అధికారం కోల్పోయాక

# అమరులపై ప్రేమ



2వ పేజీలో...

## త్యాగాలు చేసిన వారికి టిక్కెట్లు ఇస్తారా

## బిఆర్ఎస్‌కు బిజెపి నేత రఘునందన్ సవాల్

**హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** అధికారం కోల్పోయాక కార్యకర్తలు గుర్తొచ్చారా అంటూ బీఆర్ఎస్‌ను బీజేపీ నేత రఘునందనరావు ఎద్దేవా చేశారు. త్యాగం చేసిన కుటుంబాలకు సీట్ల అవకాశం ఇస్తామని చెప్పే దమ్ము, ధైర్యం బీఆర్ఎస్‌కు ఉందా అని నిలదీశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యమకారులకు సీట్లు ఇస్తామంటోన్న కేటీఆర్.. మాటను నిలబెట్టుకోవాలన్నారు. శంకరమ్మ విషయంలో తమరు ఇచ్చిన మాట గుర్తు లేదా అని ప్రశ్నించారు. అమరవీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాసి అసలైన ఉద్యమకారులకు అవకాశం ఇస్తామని ప్రమాణం చేయాలన్నారు. మల్లన్న సాగర్, పోచమ్మసాగర్‌తో బీఆర్ఎస్ వందల కోట్లు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. పొత్తు కుదరదని మోదీ చెప్పిన రోజే.. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య తెగదెంపులు అయ్యాయన్నారు.

తన యాత్రను ప్రారంభించారు. జిల్లాలోని పలాస నియోజకవర్గంలో అర్టీసీ బస్సు ఎక్కిన షర్మిలా రెడ్డి ఇచ్ఛాపురం వరకు బస్సులోనే ప్రయాణించారు. అమె వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్కం ఠాకూర్, ఏపీసీసీ మాజీ చీఫ్ గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరా రెడ్డి తదితరులు ఉన్నారు. పలాస నుంచి బస్సులో ప్రయాణించిన వైఎస్ షర్మిల.. ఈ సందర్భంగా బస్సులోని ప్రయాణికులతో ముచ్చటించారు. సాధారణ ప్రయాణికుల మాదిరిగా వారి పక్కనే కూర్చున్న షర్మిల రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పరిస్థితులు, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో వారికి జరుగుతున్న ప్రయోజనం వంటివాటిని కూడా ఆరా తీశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో ఉన్న అభిప్రాయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిలను మీడియా పలకరించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంచార్జి సుబ్బారెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా రాష్ట్రంలో అభివృద్ధి లేదన్న షర్మిల వ్యాఖ్యలకు అయన కౌంటర్ ఇస్తూ.. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చేసిందని, ఎవరు వచ్చినా.. అభివృద్ధి ఎక్కడ ఎలా జరిగిందో చూపిస్తామని అయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా జగన్‌రెడ్డి అని సంబోధించడాన్ని వైవీ తప్పుబట్టారు. ఈ వ్యాఖ్యలపై షర్మిల స్పందిస్తూ.. సుబ్బారెడ్డి గారు. .జగన్ రెడ్డిగారు అనటం నచ్చలేదంటున్నారు. సరే జగన్ అన్నగారూ అనే అందాము. దానికి ఏమీ అభ్యంతరం లేదని వ్యాఖ్యానించారు. వైవీ సుబ్బారెడ్డి రాష్ట్రంలో అభివృద్ధి చూపిస్తామన్న వ్యాఖ్యలపై వైఎస్ షర్మిల స్పందించారు. వైవీ సుబ్బారెడ్డి గారు ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూపిస్తామన్నారు. మేము చూడటానికి సిద్ధంగా ఉన్నాం. టైం,డేట్ మీరు చెప్పిన సరే,మమ్మల్ని చెప్పమన్నా సరే రెడీ. మీరు చేసిన అభివృద్ధి చూసేందుకు మేమే కాదు, మీడియా, మేధావులు, ప్రతిపక్ష పార్టీల వారు కూడా వస్తారు. మీరు చేపట్టిన అభివృద్ధి, మీరు నిర్మించిన రాజధాని ఎక్కడ, మీరు కట్టిన పోలవరం ప్రాజెక్టు ఎక్కడ? మీరు నడుపుతున్న మెట్రో ఎక్కడో చూపించండి. చూడటానికి అంధ్రప్రదేశ్ ప్రజలంతా కళ్ళల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నాం. చూపించండి' అని షర్మిల వ్యాఖ్యానించారు. వైవీ సుబ్బారెడ్డి చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్న వైఎస్ షర్మిల ప్రకటించడంతో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ, కాంగ్రెస్ పార్టీలమధ్య రాజకీయం మరింత వేడెక్కింది. అభివృద్ధి చూపించాలని షర్మిల సవాల్ విసరడంతో ఇప్పుడు వైవీ ఎలా స్పందిస్తారు? ఎక్కడ అభివృద్ధి చూపిస్తారు? లేక.. సాధారణ రాజకీయ సవాళ్లు ప్రతిసవాళ్లుగానే ఈ అంశాన్ని వదిలేస్తారా? అనేది జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఇచ్ఛాపురం పర్యటనలో వైసీపీ, వైవీ సుబ్బారెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.వైఎస్ షర్మిల ఏపీ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత వైవీ సుబ్బారెడ్డి మాట్లాడారు. షర్మిలకు ఇక్కడి అభివృద్ధి ఏం తెలుసు అని అయన ప్రశ్నించారు. ఆ వ్యాఖ్యలపై ఈ రోజు షర్మిల స్పందించారు. 'మీరు చేసిన అభివృద్ధి చూపించండి. డెవలప్ మెంట్ చూడటానికి సిద్ధంనా ఉన్నా. డేట్, టైం మీరు చెబుతారా..? నన్ను చెప్పమన్నా చెబుతా. అ డిబేట్‌కు మేధావులను పిలుద్దాం. నాతో పాటు మీడియా వస్తుంది. ప్రతిపక్షాలు వస్తాయి. గత నాలుగున్నరేళ్లలో మీరు చేసిన అభివృద్ధిని మా అందరికీ చూపించండి. మీరు అభివృద్ధి చేసింది ఎక్కడ ? మీరు చెప్పిన రాజధాని ఎక్కడా? పోలవరం ప్రాజెక్ట్ ఎక్కడా? మీ అభివృద్ధి అంధప్రదేశ్ ప్రజలు చూడాలని అనుకుంటున్నారు. మీ సవాల్‌ను స్వీకరిస్తున్నా అని' వైఎస్ షర్మిల ఓపెన్ ఛాలెంజ్ చేశారు. షర్మిల ఛాలెంజ్‌పై వైవీ సుబ్బారెడ్డి స్పందించాల్సి ఉంది.షర్మిల తన సోదరుడు ఏపీ సీఎం జగన్‌ను ఇటీవల జగన్ రెడ్డి అని పిలిచారు. అలా పిలవడం వైవీరెడ్డికి నచ్చలేదట.. ఇక నుంచి 'జగన్ అన్న గారు' అని పిలుస్తా అని ప్రకటించారు. జగన్‌ను అలా పిలవడానికి తనకేం అభ్యంతరం లేదని షర్మిల సెటైర్లు వేశారు.

షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే మోదీ మళ్లీ ఎస్సీ వర్గీకరణ అంశాన్ని తెరపైకి తెచ్చారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. విశ్లేషకులు కూడా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసి రెండు నెలలవుతోందని, వర్గీకరణ అంశంపై ఇన్నాళ్లూ స్పందించని మోదీ, తాజాగా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చే సమయంలో కమిటీ ఏర్పాటు చేయడం రాజకీయ ఎత్తుగడే అన్న చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా ఎస్సీ వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ ఈనెల 22న తొలి సమావేశం. 22న అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం ఉంది. ఆరోజు చాలా మంచి రోజు కావడంతో అదే రోజు కమిటీ తొలి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. తొలి భేటీలో సాధారణ అంశాలపై చర్చిస్తారని, వర్గీకరణకు మార్గదర్శకాలు రూపొందించుకుంటారని తెలుస్తోంది

## ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి...**

మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జైలుకు పోవడం ఖాయమన్నారు. కాళేశ్వరంతో పాటు అన్ని అక్రమాలపై విచారణ కొనసాగుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో అక్రమాలతోపాటు చత్తీస్‌గఢ్‌లో కరెంటు కొనుగోళ్లలో అవినీతి బయటపడుతుందన్న అక్కసుతోనే అయన తనపై ఆరోపణలు చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లోపు అమలు చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేసి తీరుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, 200 యూనిట్ల కరెంట్..100 రోజుల్లో ఇచ్చి.. హామీ నిలబెట్టుకుంటాం అని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో దళితుణ్ణి సీఎం చేస్తా అని చెప్పిన కేసీఆర్ ఏం చేశాడు.. దళితుణ్ణి సీఎం చేయకపోతే మెడ మీద తల నరుక్కుంటా అన్నాడు.. 9 ఏండ్లు తల నరుక్కున్నాడా..? అని అయన ప్రశ్నించారు. కేసీఆర్ దోపిడీతో.. మేము ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయలేకపోయామన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తా అని కేసీఆర్ ఇవ్వలేదు.. నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసింది.. పదేళ్లు వారికి ఉద్యోగాలు ఇవ్వకూండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది.. ఇప్పుడు నిరుద్యోగులను కేసీఆర్ ఇంటికి పంపాలా.. కేటీఆర్ ఇంటికి పంపాలాఅని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయ్యిందన్నారు. కేసీఆర్ నిరుద్యోగ భృతి మొదలుకుని డబల్ బెడ్ రూంల వరకు అన్ని హమీలను మీరు విస్మరించారన్నారు. మేము ప్రజలను మీలాగా రెచ్చగొడితే ఫార్మ్ హౌస్ దాటకపోయే వారని హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు రాదని స్పష్టం చేశారు. కాళేశ్వరంతో పాటు అన్ని అక్రమాలపై విచారణ కొనసాగుతొందన్నారు.

## సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

**25న హైదరాబాద్‌తో బూత్ లెవల్ మీటింగ్**
**ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఖర్గే**

హైదరాబాద్, : రానున్న సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు మొదలుపెట్టింది. దీనిలో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి రాష్ట్రస్థాయిలో కార్యకర్తల సమావేశాలు ప్రారంభించనుంది. సంస్థాగతంగా కార్యకర్తలను ఉత్తేజపర్చేందుకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్వయంగా ఆఫీస్ బేరర్ల మీటింగ్‌ల్లో పాల్గొననున్నారు. వీటిలో భాగంగా తొలి సమావేశం తెలంగాణలో జరగనుంది. ఇటీవలే ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎల్‌బీ స్టేడియంలో జరిగే బూత్‌లెవర్ మీటింగ్‌లో ఖర్గే పాల్గొంటారు. జనవరి 28వ తేదీన ఉత్తరాఖండ్, 29న ఒడిస్సా, ఫిబ్రవరి 3న ఢిల్లీ, 4న కేరళ, 10న హిమాచల్ ప్రదేశ్, 11న పంజాబ్, 13న తమిళనాడు, 15న ఝార్ఖండ్ సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. బూత్ నుంచి రాష్ట్ర స్థాయి వరకు కేడర్‌తో ఖర్గే సమావేశమవుతారని తెలిపారు. వచ్చే ఎన్నికలకు వారిని సమాయత్తం చేస్తారన్నారు. ఇటీవల జనవరి 4వ తేదీన జరిగిన ఓ సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ రేయింబవళ్లూ శ్రమించి 2024లో ప్రజలకు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఇవ్వాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. విభేదాలను పక్కన పెట్టాలని, మీడియాలో పార్టీ అంతర్గత విషయాలను ప్రస్తావించవద్దని అయన శ్రేణులకు సూచించారు.

## రాహుల్ యాత్ర అసోంలో అడ్డగింత



**మొదటిపేజీ తరువాయి...**

గానూ రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించా. కాంగ్రెస్ తమ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన వీడియోలనే సాక్ష్యాలుగా పరిగణించాలని చెప్పా అని సీఎం వెల్లడించారు. సోమవారం కూడా రాహుల్ యాత్ర సందర్భంగా అస్సాంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ప్రముఖ వైష్ణవ సాధువు శ్రీమంత్ శంకర్‌దేవ జన్మస్థలి బతద్రవ సత్రను దర్శించుకోకుండా రాహుల్‌ను అడ్డుకున్నారు. దీనిపై అయన తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఇక, మేఘాలయలో యూనివర్సిటీ విద్యార్థులతో రాహుల్ ఇష్టాగోష్ఠికి స్థానిక అధికారులు అనుమతులు ఇవ్వలేదు. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మపై రాహుల్ గాంధీ మరోసారి ఫైర్ అయ్యారు. తానంటే హిమంత బిశ్వ శర్మకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు.అసోం సీఎం హిమంత బిశ్వ ర్మ దేశంలోనే అత్యంత అవినీతిపరులైన ముఖ్యమంత్రులలో ఒకరని కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ అన్నారు. తన యాత్రకు బీజేపీ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. తనను ఎంత ఇబ్బంది పెడితే అంత మంచి జరుగుతుందన్నారు. తనను కావాలనే కాలేజీలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని అన్నారు. బీజేపీ తీరును యావత్ దేశం గమనిస్తోందన్నారు. మంగళవారం రాజధాని గౌహతి సమీపంలోని ఖానాపరాలో భారత్ జోడో యాత్రను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు కాంగ్రెస్ శ్రేణులపై లాఠీ చార్చ్ చేశారు. వర్సిటీ బయటే మాట్లాడిన రాహుల్ తాను విద్యార్థులను కలిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బందులేంటని ప్రశ్నించారు.

## నేతాజా మృతి మిస్టరీ తేల్చరేం




**ఏళ్లు గడుస్తున్నా మయ్యాదో తెలియదు**
**దర్యాప్తు చేస్తామన్న బిజెపి నోరు మెదపడం లేదు**
**నేతాజీ జయంతి సభలో సిఎంమమతా బెనర్జీ విమర్శలు**

కోల్‌కతా, : నేతాజీ సుభాష్ చంద్రబోస్ అదృశ్యమై ఏళ్లు గడుస్తున్నా.. అయనకు ఏమైందనే విషయం కాని, అయన మరణించిన తేదీ కాని దేశ ప్రజలకు ఇప్పటికీ తెలియకపోవడం అవమానకరమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. నేతాజీ అదృశ్యంపై దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చిన భాజపా ప్రభుత్వం.. దాన్ని ఇంతవరకు నిలబెట్టుకోలేదని విమర్శించారు. 'ఎన్నో ఏళ్లు గడుస్తున్నా.. నేతాజీ చనిపోయిన తేదీ తెలియకపోవడం దేశ దురదృష్టం. అయనకు ఏమైందో మనకు తెలియదు. నిజంగా దేశానికి ఇది సిగ్గుచేటని మమతా బెనర్జీ పేర్కొన్నారు. నేతాజీ 127వ జయంతి సందర్భంగా కోల్‌కతాలోని అయన విగ్రహానికి నివాళులర్పించిన అమె.. భాజపా ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. నేతాజీ అదృశ్యంపై దర్యాప్తు చేస్తామని అధికారంలోకి వచ్చే ముందు భాజపా హామీ ఇచ్చింది. 20 ఏళ్లుగా నేతాజీ జన్మదినం నాడు జాతీయ సెలవు ప్రకటించాలని ప్రయత్నాలు చేస్తున్నా అవి విఫలమయ్యాయి. నన్ను క్షమించండి' అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. రామమందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఒక పూట సెలవు ప్రకటించడాన్ని ప్రస్తావించిన దీదీ.. ఈ రోజుల్లో రాజకీయ ప్రచారానికీ సెలవు ప్రకటిస్తున్నారంటూ విమర్శలు గుప్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వారికి మాత్రం ఏమీ చేయడం లేదని విమర్శించారు. భారత స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అదృశ్యమైన ఘటన ఏడు దశాబ్దాలుగా మిస్టరీగానే మిగిలిపోయింది. 1945, అగస్టు 18న తైపిలో విమాన ప్రమాదంలో బోస్ మరణించారనే వాదన ఉంది. నేతాజీకి చెందినవిగా చెబుతోన్న చితాభస్మం నింపిన పాత్రను 1945 సెప్టెంబరు నుంచి టోక్యోలోని రెంకోజి అలయంలో భద్రపర్చారు. నేతాజీ మరణంపై భారత ప్రభుత్వం ఇప్పటివరకు మూడు దర్యాప్తు కమిషన్లు వేసింది. కాంగ్రెస్ హయాంలో రెండు, భాజపా ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన ఓ కమిటీ ఇచ్చిన నివేదికలు భిన్నంగా ఉన్నాయి. దీంతో అస్థికలను భారత్‌కు తెప్పించి, డీఎన్ఏ పరీక్ష నిర్వహించాలని బోస్ కుటుంబీకులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు 1ననే జీతాలు

**బడ్జెట్ సన్నాహక సమీక్షలో మంత్రి పొన్నం వినతి**

హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 23: ప్రతి నెలా ఒకటో తారీఖున ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు పడేలా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన రవాణా, బీసీ సంక్షేమ శాఖలపై బడ్జెట్ సన్నాహక సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావు, ఫైనాన్స్ జాయింట్ సెక్రెటరీ హరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ బ్జడెట్ కేటాయింపుల్లో రవాణా, బీసీ శాఖలకు ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మహాలక్ష్మి పథకం విజయవంతంగా కొనసాగుతుందని.. రోజుకు 27 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని వెల్లడించారు. ఈ పథకం వల్ల ఆదాయం తగ్గి ఖర్చు పెరుగుతుందని తెలిపారు. అదనంగా కొత్త బస్సుల కొనుగోలుకు సహాయం చేయాలని కోరారు. బ్యాంకు లోన్ లు , కొత్త నియామకాలు చేపట్టేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఉద్యోగులకు సంబంధించిన బాండ్లు, పీఎఫ్, సీసీఎస్ బకాయిలు దృష్టి సారించాలని కోరారు. ప్రతి నెలా ఫస్టుకే ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు పడేలా చూడాలని.. మహాలక్ష్మి విజయవంతానికి సహకరించాలని సూచించారు.

## అధికారం కోల్పోయాక అమరులపై ప్రేమ

**మొదటిపేజీ తరువాయి...**

తెలంగాణా సమాజం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారన్నారు. ఎంఐఎంతో నిన్నటి వరకు పొత్తు పెట్టుకుంది బీఆర్ఎస్ అని.. అదే ఎంఐఎంతో ఇప్పుడు కాంగ్రెస్ దోస్తీ చేస్తుందన్నారు. అప్పనంగా ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడికి భూములు అప్పగించి అధ్యక్షుడిని చేశారన్నారు. కవితకు సీటు ఇస్తారా?.. ఇవ్వరా? అసలు కవిత బీఆర్ఎస్‌లో ఉందా లేదా? అని ప్రశ్నించారు. మొదట శంకరమ్మ, ఎర్రోళ్ల శ్రీనివాస్ లాంటి వాళ్లకు సీట్లు ఇవ్వాలని రఘునందనరావు హితవుపలికారు. ఉద్యమకారులకు సీట్లు ఇస్తామంటోన్న కేటీఆర్..శంకరమ్మ విషయంలో మీరు ఇచ్చిన మాట గుర్తు లేదా అని నిలదీశారు. తెలంగాణా సమాజం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టిర్రని అన్నారు. ఎంఐఎంతో నిన్నటివరకు పొత్తు పెట్టుకుంది బీఆర్ఎస్..అదే ఎంఐఎంతో ఇప్పుడు కాంగ్రెస్ దోస్తీ చేస్తుందని చెప్పారు. అప్పనంగా ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడికి భూములు అప్పగించారని విమర్శించారు.

## నల్లగండ బిఆర్ఎస్‌లో ముసలం..?

**మొదటిపేజీ తరువాయి...**

అయితే కెటిఆర్ వెంటనే రంగంలోకి దిగి అయనను బుజ్జగించారని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమికి తానే కారణమైతే ఖమ్మం, మహబూబ్ నగర్ , వరంగల్ జిల్లాలో ఓటమికి ఎవరు కారణమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల్లో గాలి వచ్చింది.. పార్టీ ఓడిపోయిందన్నారు. అభివృద్ధి చేసిన మంత్రులు కూడా ఓడిపోయారని చెప్పారు. ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఎంపీ సీట్లతో పాటు నల్గొండ సీటు విషయంలో కూడా టఫ్ ఫైట్ ఉందన్నారు గుత్తా. పార్టీ అవకాశం ఇస్తే తన కొడుకు అమిత్ భువనగిరి లేదా నల్లగొండ సీటు నుంచి లోక్ సభకు పోటీ చేస్తారని చెప్పారు. దీనిపై మరో మూడు నాలుగు రోజుల తర్వాత అధిష్టానం క్లారిటీ వస్తుందన్నారు. ఇదే విషయాన్ని కెటిఆర్‌కు సూచించానని అన్నారు. కాంగ్రెస్ కు తాను దగ్గరయ్యేది ఉంటే బీఆర్ఎస్ నుంచి తన కొడుక్కి టికెట్ ఎందుకు అడుగుతానని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. తనపై కొందరు కావాలని బురద వేసే ప్రయత్నంలో ఉన్నారని పరోక్షంగా జగదీశ్ రెడ్డిపై మండిపడ్డారు. తాను పార్టీ వీడుతానని ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. ఇకపోతే కృష్ణా ప్రాజెక్టులు కేంద్రం పరిధిలోకి వెళ్తే తెలంగాణకు గొడ్డలి పెట్టు లాంటిదని అభిప్రాయపడ్డారు. సాగు, తాగు నీళ్లకు ఇబ్బంది అవుతుందని చెప్పారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్ట్ లు కెఆర్ఎంబి పరిధిలోకి పోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని చెప్పారు. ఉప ఎన్నికలు కాబట్టి ఎమ్మెల్యే కోటాలో రెండు ఎమ్మెల్సీ ఎన్నికలు వేరువేరుగా జరిగాయన్నారు. బిఆర్ఎస్ బలంగానే ఉందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని గుత్తా చెప్పారు.

### ఆ మధుర స్మృతులు చిరకాలం నిలిచిపోతాయి..
### ట్విట్టర్ వేదికగా ప్రధాని మోదీ షేర్

న్యూ డిల్లీ : కోట్లాది మంది భారతీయుల కల నెరవేరింది. బాలరాముడి రూపంలో శ్రీరాముడు అయోధ్య కు చేరాడు.. ఆ దివ్య రూపాన్ని చూసిన కోట్ల మంది భక్తులు జై శ్రీరాం అంటూ తన్మయత్వంతో పులకించిపోయారు. సోమవారం పండితులు నిర్ణయించిన దివ్య ముహూర్తాన బాలరాముడి ప్రాణ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోని ప్రధాని మోదీ మంగళవారం ట్విట్టర్ వేదికగా షేర్ చేశారు. జనవరి 22వ తేదీన అయోధ్యలో మనం ఏం చూశామో.. ఆ మధుర స్మృతులు చిరకాలం నిలిచిపోతాయి అంటూ వీడియోకు క్యాప్షన్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో విశేషంగా ఆకట్టుకుంటోంది.సోమవారం మధ్యాహ్నం 12.29 గంటలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. రామజన్మభూమిలో నూతనంగా నిర్మించిన మందిరంలో శ్రీరామచంద్రుడు బాలావతారంలో కొలువు దీరారు. ఈ కార్యక్రమానికి సినీ, రాజకీయ సహా పలు రంగాలకు చెందిన 8 వేల మంది ప్రముఖులు హాజరయ్యారు. ప్రాణ ప్రతిష్ట నేపథ్యంలో అయోధ్యాపురి విద్యుత్ కాంతుల మధ్య దేదీప్యమానంగా వెలిగిపోయింది.

అంటూ మొన్నామధ్య భావోద్వేగానికి లోనయ్యారు. తనను తాను హిందూవాదిగా ఎప్పుడూ చెప్పుకోకపోయినప్పటికీ...ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న హిందువులు మోదీనే తమ ప్రతినిధిగా భావిస్తున్నారు. అంతగా పాపులారిటీ సంపాదించుకున్నారు. అసలు మోదీ ప్రభుత్వం వచ్చిన తరవాతే హిందువులకు గౌరవం పెరిగిందని వాదిస్తున్న వాళ్లూ చాలా మందే ఉన్నారు. ఈ వాదనల సంగతి పక్కన పెడితే...మోదీ సర్కార్ మాత్రం హిందువులను ఐక్యం చేయడంలో సక్సెస్ అయిందన్న అభిప్రాయాలైతే వ్యక్తమవుతున్నాయి. అంతగా బలమైన ముద్ర పడడానికి కారణం..దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆలయాల రూపురేఖలు మార్చేయడం. అందుకోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం. అన్నింటి కన్నా అయోధ్య రామ మందిరాన్ని నిర్మించేందుకు ప్రత్యేక చొరవ చూపించడం. ఇవే ప్రధాని మోదీ ఆదరణను అమాంతం పెంచింది. "మోదీ హయాంలో అయోధ్య రాముడి గుడి కట్టారు" అని వచ్చే తరాలు చెప్పుకుంటాయి. సనాతన ధర్మాన్ని పరిరక్షించడమే తమ ఎజెండాగా చెప్పే బీజేపీకి పొలిటికల్‌గానే కాకుండా సైద్ధాంతికంగా కూడా ఇది చరిష్మాని పెంచే కీలక పరిణామం ఇది. అయోధ్య ఆలయాన్నీ రాజకీయాల కోసం వాడుకుంటున్నారన్న విమర్శలు వస్తున్నా వాటిని పట్టించుకోకుండా ఘనంగా ఈ వేడుకని నిర్వహించేందుకు సిద్ధమైంది మోదీ సర్కార్. అయోధ్య ప్రాణ ప్రతిష్ఠకు ముందు కూడా ప్రధాని మోదీ అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు. ఇటు ఉత్తర భారతం నుంచి అటు దక్షిణ భారతం వరకూ రామాయణంతో సంబంధం ఉన్న ఆలయాలను సందర్శిస్తున్నారు. అనుష్ఠాన దీక్షను పాటిస్తూనే ఆయా ఆలయాలకు వెళ్తున్నారు. పరోక్షంగా ఈ ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్న సంకేతాలిచ్చారు. ఆధ్యాత్మిక పర్యాటక రంగాన్ని ముందుకు తీసుకెళ్లడమే ప్రధాని మోదీ లక్ష్యం అని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. ఇందులో భాగంగానే ఆయన పలు కీలక ఆలయాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. వాటి రూపురేఖలు మార్చేందుకు నిధులు కేటాయించారు. ఖఔఆఊంఅ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి ఒక్కో ఆలయాన్ని తీర్చి దిద్దుతున్నారు. ఈ జాబితాలో మొట్టమొదటగా చెప్పుకోవాల్సింది కాశీ విశ్వనాథుని ఆలయం గురించే. 2019లోనే మోదీ సర్కార్ కాశీ విశ్వనాథ్ ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టింది. ఆ సమయంలో వందలాది బిల్డింగ్స్‌ని, ఇళ్లను సేకరించి వాటికి పరిహారం చెల్లించింది. దాదాపు రెండేళ్ల పాటు ఈ ఆలయ నిర్మాణ పనులు జరిగాయి. 2021లో ప్రధాని నరేంద్ర మోదీ కాశీ విశ్వనాథ్ ఆలయా?పి ని ప్రారంభించారు. ఈ కారిడార్ నిర్మాణానికి మోదీ సర్కార్ దాదాపు రూ.350 కోట్లు ఖర్చు చేసింది. వారణాసికే ఇది మెగా ప్రాజెక్ట్‌గా నిలిచింది. అప్పటి నుంచి భక్తుల తాకిడి అనూహ్యంగా పెరిగింది. ఈ కారిడార్‌లో మొత్తం 23 భవనాలు నిర్మించింది. పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సువిధా కేంద్రాలు, టూరిస్ట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేసింది. మొత్తం 5 వేల హెక్టార్లలో ఈ కారిడార్ నిర్మాణం చేపట్టింది. కాశీ విశ్వనాథుని కారిడార్ తరవాత గుజరాత్‌లోని సోమ్‌నాథ్ ఆలయంని పునర్నిర్మించింది మోదీ సర్కార్. మహమ్మద్ గజినీ పాలనలో ఎన్నోసార్లు ఈ ఆలయం దాడులకు గురైంది. ఆ తరవాత ఎన్నో సార్లు నిర్మించారు. ప్రధాని మోదీ ఈ ఆలయాన్ని పునర్నిర్మించేలా చొరవ చూపించారు ఎస్కేటీనీ ఏర్పాటు చేశారు. రూ.47 కోట్లతో తో పాటుటూరిస్ట్ ఫెసిలిటేషన్ నీ నిర్మించారు. ఈ ఆలయ నిర్మాణాన్నీ నగర శైలిలోనే చేపట్టారు. 2013 వరదల్లో ధ్వంసమైన కేదార్‌నాథ్ ఆలయాన్నీ రీడెవలప్ చేశారు. ఛార్ ధామ్ ప్రాజెక్ట్‌లో భాగంగా యమునోత్రి, గంగోత్రి, బద్రినాథ్ పుణ్యక్షేత్రాలనూ అభివృద్ధి చేశారు. ఈ నాలుగు ప్రాంతాలనూ అనుసంధానించేలా రోడ్ల నిర్మాణం కూడా చేపట్టారు. 2017లో కోయంబత్తూర్‌లోని 112 అడుగుల ఆదియోగి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈశా ఫౌండేషన్ నిర్మించిన ఈ విగ్రహాన్ని ఆవిష్కరించి అందరి దృష్టి మళ్లేలా చేశారు. తరచూ ఆలయాలు సందర్శిస్తూ వాటి ప్రాధాన్యతను తెలియజేశారు. ప్రముఖ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2019లో జమ్ముకశ్మీర్‌కి సంబంధించి ఆర్టికల్ 370ని రద్దు చేసింది కేంద్ర ప్రభుత్వం. అప్పటి నుంచి కశ్మీర్ లోయలోనూ ఆలయాలనూ రీడెవలప్ చేసే కార్యక్రమాన్ని చేపడుతోంది. శ్రీనగర్‌లోనూ ఆలయాలను పునరుద్ధరిస్తోంది. కేవలం భారత్‌లోనే కాదు. విదేశాల్లోనూ కీలక ఆలయాల నిర్మాణాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. 2018లో అబుదాబిలో తొలి హిందూ ఆలయానికి శంకుస్థాపన చేయడం అందరిలోనూ ఆసక్తిని పెంచింది. ఆ తరవాత బహ్రెయిన్‌లో 200 ఏళ్ల నాటి శ్రీకృష్ణ శ్రీనాథ్‌జీ ఆలయ రీడెవలప్‌మెంట్‌కి ప్రత్యేకంగా చొరవ చూపించారు. ఇప్పుడు అయోధ్యనీ అత్యంత వైభవంగా తీర్చిదిద్దింది మోదీ ప్రభుత్వం. అయోధ్య ఆలయం అనేది కోట్లాది మంది సెంటిమెంట్. పైగా వందల ఏళ్లుగా నలుగుతున్న వివాదం ఇది. ఈ సమస్యను పరిష్కరించడంలో చొరవ చూపించడమే కాకుండా...అయోధ్యను ఆధ్యాత్మిక పర్యాటకానికి హబ్‌గా మార్చేందుకూ అన్ని ఏర్పాట్లు చేసింది. రైల్వే స్టేషన్‌ని పునరుద్ధరించింది. కొత్తగా ఎయిర్‌పోర్ట్ నిర్మించింది. దీంతో పాటు అక్కడ ఆతిథ్య రంగమూ ఊపందుకుంటోంది. ఇలా అన్ని పుణ్యక్షేత్రాలకూ పునర్వైభవం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు ప్రధాని మోదీ. ఇకపైనా ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఇన్నాళ్లూ అంతంత మాత్రం సౌకర్యాలతో ఉన్న కీలక ఆలయాలను పునర్నిర్మించడం వల్ల అటు ఆర్థికంగానూ ప్రయోజనం కలగనుంది.

రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ లీడర్. చంద్రబాబు నాయుడు తర్వాత పార్టీలో అత్యంత సీనియర్ అయిన అశోక్ గజపతి రాజు గత కొంతకాలంగా మౌనంగా ఉంటున్నారు. ఆయన పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారు. విజయనగరం జిల్లా అంటేనే టీడీపీలో మొదట గుర్తొచ్చేది ఆయన పేరే. అలాంటిది అశోక్ గజపతి రాజు పేరు కొద్దికాలం నుంచి వినపడటం లేదు. ఆయన ఎక్కువ సమయం హైదరాబాద్ లోనే ఉంటున్నారు. అప్పుడప్పుడు విజయనగరానికి వచ్చినా పెద్దగా పట్టించుకోవడం లేదు. రాజకీయాలను కూడా పట్టించుకోకుండా ఉన్నారు. ఈసారి అశోక్ గజపతి రాజు పోటీ చేస్తారా? లేదా? అన్నది సందేహంగా మారింది. అసలు కారణమిదేనంటున్న పార్టీ నేతలు కనిపించడం.. వినిపించడం లేదే... అశోక్ గజపతి రాజును పార్టీ కూడా పట్టించుకోకపోవడం ఇక్కడ విశేషం. మీటింగ్ లలో కనిపించడం లేదు. ఆయన పేరు కూడా ఎక్కడా నేతల నోటి నుంచి ప్రస్తావనకు రావడం లేదు. రాజుగారి శకం రాజకీయంగా ముగిసినట్లేనన్న కామెంట్స్ ఆ పార్టీలో వినపడుతున్నాయి. గత ఎన్నికలలో ఓటమి తర్వాత అశోక్ గజపతి రాజులో కొంత నైరాశ్యం అలుముకుంది. దీంతో పాటు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన ట్రస్ట్ శాసనసభ నుంచి తన కుమార్తెను, విజయనగరం లోక్‌సభ నుంచి తాను బరిలోకి దిగి ఓటమి పాలయిన తర్వాత కొంత కాలంపాటు యాక్టివ్ గానే ఉన్న పెద్దాయన ఆ తర్వాత పెద్దగా కనిపించడం మానేశారు. రాజకీయాల్లోకి ఇంకా కొనసాగి తనతో పాటు తన కుటుంబానికున్న గౌరవ ప్రతిష్టలను దెబ్బతీయడం ఎందుకని ఆయన ప్రశ్నించుకున్నట్లుంది.

ఇప్పటి రాజకీయాలను తాను చేయలేరు. ఆయనలో ఉన్న నిజాయితీ అవైపుగా నడవనివ్వదు. డబ్బులు మాత్రమే కాదు.. అబద్ధాలు చెప్పి గెలవగలగాలి. ఆ పని అశోక్ గజపతి రాజు చేయలేరు. ఆయన నైజం తెలిసిన వారికి ఎవరైనా ఇది అర్థమవుతుంది. అందుకే ఆయన కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతున్నారు. పైగా ఆరోగ్య పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే ఉంది. వయసు మీద పడుతుంది. ఈ తరుణంలో రాజకీయాల్లో చురుగ్గా ఉండలేమని, ఈ తరం నేతలతో నెగ్గుకు రాలేమని భావించి అశోక్ గజపతి రాజు సైలెంట్ అయ్యారంటున్నారు. పార్టీ కూడా ఆయన అలా ఉండి పార్టీకి మద్దతిస్తే సరిపోతుందిలేనని భావిస్తున్నట్లుంది. అందుకే ఆయన పేరు ఎక్కడా వినిపించడం లేదు. ఆయన కూడా కనిపించడం లేదు.

దింపే ఎన్నికల యుద్ధంలో సామాన్య ప్రజలే స్టార్ క్యాంపెయినర్లన్నారు. జగన్‌ను నమ్మి మోసపోయిన ప్రతి నిరుద్యోగి ఒక స్టార్ క్యాంపెయినర్ అని అన్నారు. దగా పడ్డ ప్రతి అన్నదాత ఒక స్టార్ క్యాంపెయినర్ అని అన్నారు. ప్రభుత్వ బాదుడుతో బలైన ప్రతి పేదవాడు ఒక స్టార్ క్యాంపెయినర్ అన్నారు. అణిచివేతకు గురైన ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సోదరుడు కూడా వైసీపీని కూల్చే స్టార్ క్యాంపెయినర్లు అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ ట్వీట్ చేశారు.ఉరవకొండలో వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. చంద్రబాబుకు స్టార్ క్యాంపెనర్లు ఉన్నారని.. పక్క రాష్ట్రంలో నివసిస్తున్న పవన్ కళ్యాణ్, పురందేశ్వరి, ముగ్గురు మీడియా అధిపతులు చంద్రబాబు నాయుడుకు స్టార్ క్యాంపెనర్లే అంటూ విమర్శించారు. రాష్ట్రాన్ని అడ్డంగా విభజించిన కాంగ్రెస్‌లో చంద్రబాబు స్టార్ క్యాంపెనర్లు ఉన్నారని అన్నారు. చంద్రబాబు కోసం పనిచేసే స్టార్ క్యాంపెనర్లు మేధావులుగా ఫీలవుతున్నారని ఎద్దేవా చేశారు. 'ప్రతి పేద ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న మీ బిడ్డకు స్టార్ క్యాంపెనర్లు లేరు. మీ బిడ్డకు ఉన్న స్టార్ క్యాంపెనర్లు మీరే' అని సీఎం జగన్ పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయు కృషి

బాసర: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ పీఆర్టీయూ-2024 కాలెండర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయు నిరంతర పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయు నిరంతర పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ సతీశ్వర్ రావు, సంజీవ్ రావు దేశాయ్, ఎంఈఓ మైసాజి, ఎంపీడీఓ నాగనాథ్, మెడికల్ ఆఫీసర్ ఆకాష్, సంఘం అధ్యక్షుడు కె. గంగాధర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నర్సయ్య, తేజశ్రీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రమేష్, నోడల్ అధికారి నర్సారెడ్డి, రఘు, సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల చిన్నారి గుండెపోటుతో మృతి

అమ్రోహా: మొబైల్ ఫోన్‌తో ఆడుకుంటూ ఐదేళ్ల చిన్నారి గుండెపోటుతో మృతి చెందింది. ఈ షాకింగ్ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలోని హసన్‌పూర్ కొత్వాలిలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే.. ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలోని హసన్‌పూర్ కొత్వాలిలో హతైఖేడాలో నివాసం ఉంటోన్న ఐదేళ్ల బాలిక కామిని ఆదివారం తల్లి పక్కన బెడ్‌పై పడుకుని మొబైల్ ఫోన్‌లో కార్టూన్లు చూస్తూ ఉంది. ఉన్నట్లుండి ఫోన్ చిన్నారి చేతుల్లోనుంచి జారి పోయింది. చిన్నారి తల్లి వెంటనే చూడగా అప్పటికే బాలిక అపస్మారిక స్థితిలోకి చేరుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు చిన్నారిని హుటాహుటీన సమీపంలోని ప్రైవేట్ అస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు నిర్ధారించారు. చిన్నారి గుండెపోటుతో చనిపోయి ఉండవచ్చని హసన్‌పూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జి డాక్టర్ ధ్రువేంద్ర కుమార్ తెలిపారు.

చిన్నారి మృతికి గల కారణాలు తెలుసుకొనేందుకు మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం అప్పగించాలని కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేసామని, కానీ వారు అంగీకరించలేదని అమ్రోహా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్యపాల్ సింగ్ అన్నారు. చిన్నారి గుండెపోటుతో చనిపోయిందా లేదా మరేదైనా వ్యాధితో చనిపోయిందా అనే అనే విషయం ఇంకా తెలియరాలేదు. ఈ ప్రాంతంలో ఇలాంటి ఘటన జరగడం ఇదేం మొదటిసారి కాదు. గత రెండు నెలల్లో అమ్రోహా, బిజ్నోర్ జిల్లాలలో గుండెపోటుతో డజనుకు పైగా పిల్లలు, యువకులు ఇదే విధంగా ఆకస్మికంగా మృతి చెందారు.గతేడాది డిసెంబర్ 31న అమ్రోహాలోని హసన్‌పూర్ ప్రాంతంలో క్రికెట్ ఆడుతుండగా ప్రిన్స్ కుమార్ (16) అనే యువకుడు స్పృహతప్పి పడిపోయాడు. అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు ప్రకటించారు. తన కొడుకు శారీరకంగా దృఢంగా ఉన్నాడని, ఎందుకు చనిపోయాడో అర్థంకావట్లేదని మృతుడి తండ్రి రాజీవ్ సైనీ మీడియాకు తెలిపాడు. ఇక బిజ్నోర్‌కు చెందిన షిప్రా (12 ఏళ్ల) గతేడాది డిసెంబర్ 9న తరగతి గదిలోనే కుప్పకూలి చనిపోయింది. సీనియర్ వైద్యుడు డాక్టర్ రాహుల్ బిష్ణోయ్ మాట్లాడుతూ.. సాధారణంగా చల్లని వాతావరణం కారణంగా గుండెపోటు సంభవించే అవాశం ఉంది. ఆక్సిజన్ స్థాయిలు, రక్తపోటు పడిపోయి, రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పెంచుతుంది. ప్రతి ఒక్కరూ చలి నుంచి తమను తాము రక్షించుకోవాలని' ఆయన అన్నారు.

# చంద్రబాబుకు ఇంటాబయటా స్టార్ కాంపెయినర్లే

మొదటిపేజీ తరువాయి...

ఇంకా స్టార్ క్యాంపెయినర్‌లు చాలామందే ఉన్నారు. అమరావతిలో బాబు బినామీలు ఉన్నట్లే.. ఇతర పార్టీల్లో చంద్రబాబు బినామీలు స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారు. కొందరు టీవీల్లో విశ్లేషకులు, మేధావుల పేరిట టీవీల్లో కూడా కనిపిస్తారని సీఎం జగన్ విమర్శించారు. చెడు మాత్రమే చేసిన చరిత్ర ఉన్న చంద్రబాబు నాయుడికి గజ దొంగల ముఠా ఉంది. ఆయనకు మంచి చేసిన ఘనతే లేదు. పాలనతో మోసం చేసిన ఘనతే ఉందని విమర్శించారు. ఏం చేయని ఆయనకు ఇంత మంది స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారు. బాబును భుజాన మోసే ముఠా చాలామందే ఉన్నారు. జెండాలు జత కట్టిన వాళ్లంతా అనుకుంటున్నారని మండిపడ్డారు. తనకు అలాంటివారు ఎవరూ లేరన్నారు. పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టో లో చంద్రబాబు హామీ ఇచ్చారని.. ఎన్నికలయ్యాక మేనిఫెస్టో చెత్త బుట్టలో పడేశాడు. అక్కాచెల్లెమ్మలకు ఇచ్చిన ఆ మాట గాలి కొదిలేశాడు. అక్టోబర్ 2016 నుంచి ఆ అక్కాచె÷-లలెమ్మలకు సున్నా వడ్డీ పథకం రద్దు చేశాడు. అప్పట్లో.. పొదుపు సంఘాల రుణాలు కాస్త.. తడిసి మొపెడు అయ్యి వడ్డీలు, చక్రవడ్డీలు కట్టుకునే పరిస్థితికి వచ్చింది. పొదుపు సంఘాల అక్కాచె÷-లలెమ్మలు ఒక్క మోసంతో చంద్రబాబు నాయుడిగారి ఆటతో నష్టం జరిగిందని.. దెబ్బ పడింది అనడానికి ఇదే ఉదాహరణ. చంద్రబాబు మోసానికి ఏ గ్రేడ్, బీ గ్రేడ్ సంఘాలు కూడా కిందకు పడిపోయాయన్నారు. గతంలో జన్మభూమి కమిటీ స్థాయి నుంచి సీఎం స్థాయి దాకా లంచాలిస్తేనే పనులు జరిగేవని.. ఇప్పుడు పారదర్శకంగా సంక్షేమం అర్హులకు అందుతోందని జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కూడా ఓ పాలన ఉండేది. అప్పుడు కూడా ఒకే రాష్ట్రం.. ఇదే రాష్ట్రం. ఇదే బ్జడెట్. మారిందల్లా కేవలం ముఖ్యమంత్రే. మిగిలినవి మామూలే. అప్పుల గ్రోత్ రేటు కూడా తక్కువే. మీ బిడ్డ ప్రభుత్వంలో అక్కచె÷-లలెమ్మమ ముఖంలో చిరునవ్వులు కనిపిస్తున్నాయ న్నారు. గతంలో దోచుకో పంచుకో తినుకో ఉండేది. ఇప్పుడు మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడు.. నేరుగా మీ ఖాతాల్లోనే డబ్బు జమ అవుతోంది. తేడా గమనించమని కోరుతున్నానన్నారు. ఏనాడూ మంచి చేయని చరిత్ర ఉన్న చంద్రబాబు కోసం పక్క రాష్ట్రం.. పక్క పార్టీల్లోనూ స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారని.. మంచినే నమ్ముకున్న తనకు అలాంటి వాళ్ల అవసరం తనకు ఏమాత్రం లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఉరవకొండ లో వైఎస్సార్ ఆసరా నిధుల జమ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రతిపక్షాల కూటమి రాజకీయంపై విసుర్లు విసిరారు. ఏమీ చేయని వారికి, చెడు మాత్రమే చేసిన చరిత్ర ఉన్న వారికి, చంద్రబాబుకు, ఆయన ఎల్లో మీడియాకు, ఆయన గజదొంగల ముఠా, ఆయనకు తోడు పత్రికుల, చానళ్లు వీళ్లందరికీ తోడు ఒక దత్తపుత్రుడు. రోజూ ఇలాంటి వారికి సమాధానం ఇవ్వాల్సి రావడమే నిజంగా కలికాలం అనిపిస్తుంది. ప్రతి ఇంట్లోనూ జరిగిన మంచి కనిపిస్తోంది. అయినా రోజూ అబద్దాలు, ఎక్కువ మంది వాళ్లవైపు ఉన్నారు కాబట్టి, టీవీ చానళ్లు ఉన్నాయి కాబట్టి రోజూ అబద్దాలతో వడ్డించడం, దానికి కూడా సమాధానాలు చెప్పుకోవాల్సిన పరిస్థితి అంటే దీన్నే కలికాలం అంటారని విమర్శలు చేశారు. మంచీ చేయకపోయినా, ఏ స్కీములూ ఆయన అమలు చేయకపోయినా కూడా కేవలం మోసాలే ఆయన చేసినప్పటికీ చంద్రబాబు కేమో స్టార్ క్యాంపెయినర్లు దండిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. బాబు కోసం చంద్రబాబును భుజాని కెత్తుకొని మోసే ముఠా. చాలా మంది ఉన్నారు. మన రాష్ట్రంలో ఎవరూ ఉండరు. వాళ్లు ఇళ్లు, కాపురాలు,సంసారాలు పక్క రాష్ట్రంలో ఉంటాయి. పక్క రాష్ట్రంలో పర్మినెంట్ రెసిడెంట్‌గా ఉన్న దత్తపుత్రుడు స్టార్ క్యాంపెయినర్ అయితే, చంద్రబాబు వదినగారు.. ఆమె పక్కపార్టీలోకి వెళ్లి చంద్రబాబుకు మరో స్టార్ క్యాంపెయినర్. ఆయన వదిన అంటే అందరికీ తెలిసే ఉంటుంది. పక్క రాష్ట్రంలో శాశ్వతంగా ఉంటున్న ముగ్గురు మీడియా అధిపతులు. అక్కడున్న ఆ మీడియా అధిపతులు కూడా బాబుకు స్టార్ క్యాంపెయినర్లే. అభివృద్ధీ చేయని వారికి, ప్రజలకు ఏ మంచీ చేయని వారికి, ప్రజలకు మోసాలే చేసిన వారికి ఈ రాష్ట్రానికి కూడా అన్యాయం చేసిన వారికి ఇంత మంది స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారు గానీ, ప్రతి పేద ఇంటికి అభివృద్ధి ఫలాలు అందించిన మీ బిడ్డకు, ప్రతి పేద ఇంటికీ మంచి చేసిన మీ బిడ్డకు ఎలాంటి స్టార్ క్యాంపెయినర్లూ లేరు. కానీ మీ బిడ్డ వీళ్లందరినీ నమ్ముకోలేదు. వీళ్లందరికీ ఈ సందర్భంగా చెప్పాలనుకుంటున్నాడు. వీళ్లందరికన్నా ఎక్కువ స్టార్ క్యాంపెయినర్లు మీ బిడ్డకు ఉన్నారని చెప్పడానికి సంతోషపడుతున్నాడు. మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లు ఎవరో తెలుసా..ఈ జెండాలు జతకట్టిన వారంతా అనుకుంటున్నారు.. మీ బిడ్డకకు స్టార్ క్యాంపెయినర్లు లేరని.. వారికీ నాకూ తేడా ఏమిటో తెలుసా.. కుట్రలు, కుతంత్రాలతో జెండాలు జతకట్టడమే వారి ఎజెండా.. జనంగుండెల్లో గుడి కట్టడమే మీ జగన్ ఎజెండా.. కాబట్టే వారికి భిన్నంగా నాకున్నంత మంది స్టార్ క్యాంపెయినర్లు, దేశ చరిత్రలోనే కాదు.. రాజకీయ చరిత్రలోనే ఎవరూ ఉండరని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని అన్నారు. మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లు.. మీరేనని అన్నారు. పైన దేవుడు..కింద మేరంతా ఉన్నారని అన్నారు. ఆ మంచి జరిగిన ఆ ప్రతి ఇల్లూ.. ఆ ప్రతి ఇంట్లో ఉన్న నా అక్కచె÷-లలెమ్మలందరూ మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. ఒక వైయస్సార్ ఆసరా అందుకున్న నా అక్కచె÷-లలెమ్మలంతా 80 లక్షల మంది అక్కచె÷-లలెమ్మలు మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. సున్నావడ్డీ అందుకున్న కోటి మందికిపైగా మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. 57 లక్షల మంది తల్లులు, కోటికిపైగా ఉన్న ఆ పిల్లలు వీళ్లంతా కూడా మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. చేయూత అందుకున్న 31 లక్షల మంది నా అక్కచె÷-లలెమ్మలు వీరంతా కూడా మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. 31 లక్షల మంది ఇళ్ల పట్టాలందుకున్న నా అక్కచె÷-లలెమ్మలు, వాళ్ల కుటుంబాలు, అందులో 22 లక్షల ఇళ్లు నిర్మిస్తున్న ఈ కుటుంబాలన్నీ కూడా మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. రైతు భరోసా అందుకుంటున్న అరకోటికిపైగా ఉన్న 52 లక్షల మంది ఆ రైతన్నలందరూ మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లే. నెలనెలా పెన్షన్లు అందుకుంటున్న 65 లక్షల మంది నా అవ్వాతాతలు, నా వికలాంగులు, వికలాంగ సోదరులు, అక్కచెల్లెమ్మలు, వితంతు అక్కచెల లెమ్మలు వీళ్లందరూ మీ బిడ్డకు స్టార్ క్యాంపెయినర్లేనని అన్నారు.

## ఫిబ్రవరి నెలాఖరులో కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు !

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23: కొత్త రేషన్‌కార్డుల కోసం ఫిబ్రవరి నెలాఖరులో దరఖాస్తులను తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ నిర్ణయించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే కొత్త రేషన్‌కార్డుల కోసం ఆరు గ్యారెంటీల దరఖాస్తులతోపాటు విడిగా దరఖాస్తు తీసుకున్నారు. కానీ, వాటిని పరిగణనలోకి తీసుకోవడం లేదని తెలిసింది. గతంలో మాదిరిగానే మీ సేవ ద్వారా దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇప్పటికే నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (ఎన్ఐసీ) ద్వారా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించినట్టు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు రేషన్‌కార్డును ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటున్నది.రాష్ట్రంలో చాలా మందికి రేషన్‌కార్డులు లేకపోవడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్‌కార్డులు ఉండగా 2.86 కోట్ల మంది లబ్ధిదారులన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు 6.5 లక్షల కొత్త రేషన్‌కార్డులను జారీ చేసింది. తద్వారా సుమారు 20 లక్షల మందికి లబ్ధి జరిగింది.



ఏ ప్రజాస్వామ్య దేశంలోనైనా ఓటు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ఆ దేశ స్థితిగతులను ప్రభావితంచేసే శక్తి ఓటుకుంది. 'ప్రజాస్వామ్యం వర్థిల్లాలంటే ప్రతి పౌరుడు తన అంతరంగంలో ప్రజాస్వామిక సంస్కారాన్ని అలవరుచుకోవాలి. ప్రజాస్వామ్య సంస్కారం బయట ఎక్కడి నుంచో వచ్చింది కాదు, మనలో నుంచే వచ్చింది' అంటాడు గాంధీజీ. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలంటే..ఆ ప్రజాస్వామ్యాన్ని సరైన దిశలో నడిపించగల ప్రజాప్రతినిధులను ఎన్నుకునే బాధ్యత, హక్కు తమదేనని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల మనోభావాలను ప్రకటించే ఆయుధం ఓటు. ఇది భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు. 'ఓటు అనే ఆయుధంతో/ పోరాడుతావో/ నోటు అనే వ్యసనంతో/ మరణిస్తావో'నని ఓ కవి అన్నట్టు-అ ఓటు.. నోటుకు లొంగిపోతే ప్రజలు ప్రశ్నించేతత్వాన్ని కోల్పోయే పరిస్థితి ఎదురవుతుంది. భారత రాజ్యాంగంలోని 324 అధికరణం ద్వారా కల్పించిన ఈ సార్వత్రిక ఓటు హక్కు 1950 నుంచి అమల్లోకి వచ్చింది. ఓటుకున్న ప్రాధాన్యతను, విలువను దేశ ప్రజలందరికీ తెలియజెప్పేందుకు, అర్హులైన యువతీయువకులను ఓటరుగా నమోదు చేసుకునేలా

నుంచీ ఓటర్ల జాబితా సవరణలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బోగస్ ఓట్లు చర్చనీయాంశంగా మారింది. మృతులు, వలస వెళ్ళిన వారి ఓట్లు తొలగించకపోవడం, ఇతర ప్రాంతాల వారి పేర్లు జాబితాలో నమోదు చేయడం, ఒకే ఇంటి నెంబరులో పది-ఇరవై మంది కంటే మించి ఓటర్లు వుండడం వంటి అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయి. తిరుపతి ఉపఎన్నికలో 30 వేలకు పైగా ఓటర్ గుర్తింపు కార్డులు అనాడు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన ఐఏఎస్ అఫీసర్ ఐడీ నుంచే డౌన్‌లోడ్ అయినట్టు నిర్ధారణ అవడంతో ఎన్నికల సంఘం సదరు అధికారిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఓట్ల తొలగింపునకు భారీ ఎత్తున దరఖాస్తులు రావడమే దీనికి కారణం. సాధారణంగా ఎవరైనా వ్యక్తి మరణిస్తేనో, ఇతర ప్రాంతాలకు వెళితేనో ఓటు హక్కును తొలగించాలని ఫారం-7 దరఖాస్తులు సమర్పిస్తారు. అయితే, ఇటీవల ప్రత్యర్థి పార్టీలకు చెందిన వారి ఓట్లను తొలగించేందుకు భారీగా ఫారం-7 దరఖాస్తు చేసినట్లు తీవ్ర ఆరోపణలొచ్చాయి. అన్నిరకాల ఎన్నికల్లోనూ ఈ బోగస్ ఓట్లు నమోదవుతున్నాయి. దీనిపై అధికార, ప్రధాన ప్రతిపక్షం ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడమూ పరిపాటిగా మారింది. రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కలిగించే విధంగా బోగస్ ఓట్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఏదిఏమైనా

రూపొందించడం ఎన్నికల కమిషన్ బాధ్యత. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలి.

'కూటికి గుడ్డకున్ ప్రజలు, కొంగరవోవుచుండ నీటుగా/ మోటారుబండ్లపై నగదు మూటలతో కలవారి వోటు భి/ క్షాటన సాగుచున్నయది జాగ్రత! దేశ నివాసులారా! మీ/ యోటులు స్వీయభారత సముజ్వల గాత్రికి సూత్ర బంధముల్' అంటాడు జాషువా. అయోగ్యులకు ఓటు వేస్తే దేశాన్ని సమస్త కష్టాలకు గురిచేస్తారని 60వ దశకంలోనే ఆయన హెచ్చరించాడు. క్రియాశీలకంగా పాల్గొనాల్సిన యువత.. రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. సాధారణ ఎన్నికల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో తక్కువ ఉంటోంది. చదువుకున్న వారు ఓటింగ్‌పై ఆసక్తి చూపడం లేదు. 'మీకు ఓటు హక్కు ఇచ్చింది రాజులా బతకమని, బానిసలా బతకమని కాదు' అంటారు అంబేద్కర్. 'ప్రతి ఓటును లెక్కించడం, ఏ ఒక్క ఓటరును వదిలిపెట్టకూడదు' అన్న థీమ్‌తో ఈ ఏడాది నిర్వహించే ఓటర్ల దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. పాత, కొత్త ఓటర్లు ముసాయిదాలో తమ ఓటును సరిచూసుకోవాలి. రాజ్యాంగం ఇచ్చిన హక్కును సద్వినియోగం చేసుకోవాలి. 'జాగ్రత్త/ ప్రతీ ఓటూ/ ఒక పచ్చి నెత్తురు మాంసం/ చూస్తూ చూస్తూ వేయకు ఎదో గద్దకు/ అది కేవలం కాగితం మీద గుర్తు కాదు/ జీవితం కింద ఎర్తు' అంటాడు అలిశెట్టి ప్రభాకర్. విచక్షణతో ఓటు వేస్తేనే ప్రజాస్వామ్యం మనగలుగుతుంది.

నియమిస్తారా.!!వచ్చే నెల 1వ తేదితో సర్పంచ్‌ల పదవి కాలం ముగుస్తుంది. అయితే ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహణ కష్టం అని భావిస్తున్నారు ప్రభుత్వ పెద్దలు. ఎన్నికల నిర్వహణకు కనీసం 3 నెలల సమయం కావాలి అంటున్నారు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు. కానీ అంత సమయం లేకపోవడంతో ఈ సర్పంచ్‌ల పదవి కాలాన్ని పొడిగిస్తారా లేక ప్రత్యేక అధికారి పాలన పెడతారా అనేది స్పష్టం చేయడం లేదు ప్రభుత్వం. గ్రామాల్లో ఉన్న సమస్యలు, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తాం అని చెప్పిన 6 గ్యారెంటీలు ఎలా.? అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గ్రామ పంచాయితీ సర్పంచ్‌లు. మరోవైపు గ్రామసభలు పెడితే 6 గ్యారెంటీలతో పాటు, ఇతర హామీలపై ప్రభుత్వాన్ని, అధికారులను ఎక్కడ నిలదీస్తారో అని ఎన్నికలను వాయిదా వేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం అని అంటున్నారు గ్రామ సర్పంచ్‌లు.సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో గ్రామ పంచాయితీ చెక్ పవర్ ఎవరికి ఇస్తారో అనేది ఇంకా స్పష్టం కావాల్సి ఉంది. అయితే ఎంపిడిఓతో పాటు గ్రామ కార్యదర్శికి ఇస్తారా.. లేక ఎమ్మార్వో, పంచాయతీ రాజ్ ఇంజనీర్‌లకు ప్రత్యేక బాధ్యతలు ఇస్తారా.. అదీకాక 4 గ్రామాలకు ఒక్క మండల స్థాయి అధికారిని ఇంచార్జిగా నియమించి వారికే చెక్ పవర్ ఇస్తారా.? అనే అంశం ఇంకా తేలాల్సి ఉంది. అయితే గతంలో 4,5 గ్రామాలకు ఒక్క మండల స్థాయి అధికారిని నియమించి గ్రామ కార్యదర్శికి చెక్ పవర్ ఇచ్చారు. ఈసారి కూడా గతం మాదిరిగానే చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది

# జై భారత్ లక్ష్యాలు సాధ్యమేనా




**విశాఖపట్టణం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** ఇప్పుడు రాజకీయ పార్టీలన్నీ ఉచిత పథకాల మీద ఆధారపడుతున్నాయి. ప్రజలు ఓట్లు వేయాలంటే రకరకాల స్కీముల్ని పెట్టాలనుకుంటున్నారు. కానీ ఈ రాజకీయ పార్టీలన్నింటికీ భిన్నంగా మేనిఫెస్టో రెడీ చేసుకుంటోంది జై భారత్ నేషనల్ పార్టీ. మాజీ సీబీఐ జేడీ లక్ష్మినారాయణ పెట్టిన కొత్త పార్టీ అది. దేహి అని ప్రభుత్వం వైపు చూడకుండా, స్వావలంబన సాధించే స్థాయికి ప్రజల ప్రమాణాలను పెంచడమే జైభారత్ నేషనల్ పార్టీ లక్ష్యమని పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. అవసరమైతే ప్రభుత్వానికే ప్రజలు సాయం అందించేలా, కులమతాలకు అతీతంగా, ప్రజా ప్రగతిని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రముఖ న్యాయవాది, బహుజన సమాజ్ పార్టీ నాయకుడు లంకా కరుణాకర్ దాస్ జైభారత్ నేషనల్ పార్టీలో జేడీ లక్ష్మీనారాయణ సమక్షంలో చేరారు. ఆయనతోపాటు పలువురు దళిత, క్రిస్టియన్ నాయకులు పెద్ద ఎత్తున జైభారత్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజయవాడలోని కేసీ ఫంక్షన్ హాలులో జరిగిన సభలో జేడీ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను, బడుగుబలహీన వర్గాలను పైకి తేవడమే తమ ముందున్న లక్ష్యం అన్నారు. అందుకే, డాక్టర్ లంకా కరుణాకర్ దాస్ కు జైభారత్ నేషనల్ పార్టీలో ఉపాధ్యక్ష పదవి ఇచ్చి ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారుభయపడకు.. నిన్ను పేరు పెట్టి పిలిస్తున్నా... అంటూ, బైబిల్ వాక్యాన్ని ఉటంకించిన జేడీ లక్ష్మీనారాయణ అవినీతి, విధ్వంసం, డ్రగ్స్, రౌడీయిజం లేని ఆంధ్రప్రదేశ్ కావాలన్నారు. తనకు పలు రాజకీయ పార్టీల నుంచి ఆహ్వానాలు, ఒత్తిడులు ఉన్నా నిజాయితీ కలిగిన జేడీ లక్ష్మీనారాయణ సారథ్యం వహిస్తున్న జైభారత్ నేషనల్ పార్టీలో తాను చేరారని డాక్టర్ లంకా కరుణాకర్ చెప్పారు. ఆర్థిక బానిసత్వం నుంచి విముక్తి కోసం ప్రజలంతా జై భారత్ పార్టీని బలపరచాలని లంకా కరుణాకర్ పిలుపునిచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా తన క్రిస్టియన్ సంస్థ ద్వారా ఎంతో మందికి ఉపాధి కల్పించిన తాము, రాష్ట్రంలోని 676 మండలాల్లో ఉపాధి కల్పన, మహిళల ఉన్నతి కార్యక్రమాలను చేపడతామన్నారు. ఏపీలోని అన్ని పార్టీలు ప్రత్యేక హోదా సాధించే ప్రయత్నాన్ని చిత్తశుద్ధిగా చేయలేదని విమర్శించారు. దళిత క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన నేతలు జైభారత్ నేషనల్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వెంటనే జైభారత్ నేషనల్ పార్టీకి ఉపాధ్యక్షుడిగా డాక్టర్ లంక కరుణాకర్ దాస్ ను నియమిస్తూ, పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ ప్రకటన చేశారు. బి.ఎస్.పి. నాయకుడిగా, అడ్వకేట్ గా, క్రిస్టియన్ సంఘాల ప్రతినిధిగా ఉన్న కరుణాకర్ కు దళితుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ఈ పదవి కల్పించినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా లంక కరుణాకర్ పార్టీ కార్యక్రమాలు విస్తృత పరిచేలా పనిచేయాలని జేడీ లక్ష్మీనారాయణ సూచించారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా మాజీ డిజిపి ?

**మహేందర్ రెడ్డి వైపు మొగ్గు చూపిన సిఎం**
**ఇప్పటికే నియామక ఫైలు గవర్నర్‌కు పంపిన ప్రభుత్వం**
**కమిషన్ సభ్యుల నియామకం తరవాత జాబ్ షెడ్యూల్**

**హైదరాబాద్, : యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా మాజీ డిజిపి మహేందర్ రెడ్డిని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆయన సమర్థుడైన అధికారిగా పేరు తెచ్చుకున్నా రు. అలాగే నిబద్దత కలిగిన అధికారిగా పేరుంది. దీంతో ఆయన పేరును సిఫార్స్ చేసినట్లు తెలుస్తోంది. కమిషన్‌లో నియామకానికి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. ఛైర్మన్ పదవి కోసం 50 మంది, సభ్యుల కోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి , న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి నిర్మలతో కూడిన స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించింది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారి మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి నియామకం అయ్యే అవకాశం ఉంది. ఛైర్మన్ పదవి కోసం మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డితో పాటు మరో ఇద్దరి పేర్లను స్క్రీనింగ్ కమిటీ పరిశీలించింది. అయితే తెలంగాణకు చెందిన మహేందర్ రెడ్డికే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించే వ్యక్తికే బాధ్యతలు అప్పగించాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ బాధ్యతలను విశ్రాంత ఐపీఎస్‌కు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఛైర్మన్ పదవి కోసం మహేందర్‌రెడ్డితో పాటు ఓ విశ్రాంత అధికారి, త్వరలో రిటైర్ అవనున్న మరో ఐపీఎస్ అధికారి పేర్లను ఎంపిక చేసినట్లు సమాచారం. వీరిలో మహేందర్‌రెడ్డి ఒక్కరే తెలంగాణకు చెందిన వ్యక్తి కావడంతో... ఆయననే ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ నియామకఫైలును... గవర్నర్ తమిళిసై ఆమోదం కోసం ప్రభుత్వం పంపినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, పరీక్షల నిర్వహణలో బోర్డు విమర్శల పాలయింది. పరీక్షపేపర్ లీకులో బోర్డులో పని చేసే ఉద్యోగులే ఉండటం రాజకీయ దుమారం రేపింది. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నిబంధనల ప్రకారం బోర్డులో ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉండాలి. ప్రస్తుతం ఇద్దరు సభ్యులు మాత్రమే ఉన్నారు. ఛైర్మన్ పదవితో పాటు 8 మంది సభ్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇద్దరు సభ్యులను పరిగణనలోకి తీసుకుంటే ఛైర్మన్‌తో పాటు తొమ్మిది మంది సభ్యుల్ని ప్రభుత్వం నియమించాల్సి ఉంది. బోర్డులో కీలకమైన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పోస్టు కూడా ఖాళీగా ఉంది. నిబంధనల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందిన, తెలంగాణ ఐఏఎస్ ను ఈ పోస్టులో నియమించాల్సి ఉంటుంది. గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా పని చేసిన ఐఏఎస్ అధికారి సంతోష్...జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది.కొత్త బోర్డు సభ్యులను నియమించిన తర్వాత పోటీ పరీక్షలు నిర్వహించాలని సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. టీఎస్‌పీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ అనుసరిస్తున్న విధివిధానాలను అధ్యయనం చేసేందుకు ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెరుగైన విధానాలను కమిటీ అధ్యయనం చేసింది. కొన్ని రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ల పనితీరును పరిశీలించనుంది. తర్వాత అధ్యయన నివేదిక సభ్యులు ప్రభుత్వానికి అందజేయనున్నారు. కమిషన్‌లో పలు మార్పులు జరిగే అవకాశంద ఉంది. యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...పోటీ పరీక్షల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించేందుకు సలహాలను కోరారు. కొత్త బోర్డు నియమించిన వెంటనే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసే అవకాశం ఉంది. గ్రూప్-2 పరీక్షలతో ఇప్పటి వరకు పరీక్షల తేదీలు ప్రకటించని నోటిఫికేషన్లకు షెడ్యూలు ప్రకటించనుంది.

# నెగిటివ్ ప్రచారం నమ్ముకున్న టీడీపీ, జనసేన

**నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి అనేక కారణాలున్నాయి. అందులో ఒక కారణం కాంగ్రెస్ ఎన్నికల సమయంలో రూపొందించిన నెగిటివ్ ప్రచారం. ఈ యాడ్స్ ప్రజల్లోకి వేగంగా వెళ్లడమే కాకుండా ఆకట్టుకునేలా ఉండటంతో ప్రజలు పార్టీ వైపు మొగ్గు చూపారన్న ఒక అంచనాలు మాత్రం వినిపించాయి. ఇప్పుడు అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ లో అధికార పార్టీ వైసీపీ మీద కూడా తెలుగుదేశం పార్టీ నెగిటివ్ ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ మేరకు యాడ్స్ రూపొందించే వారికి ఈ పనిని అప్పగించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి యాడ్స్ రూపొందించిన వారి చేతనే ఈ ప్రకటనలు తయారు చేయించే పనిలో సైకిల్ పార్టీ ఉంది. షర్మిలను మార్చరన్న గ్యారంటీ ఉందా? ప్రజలను ఆకట్టుకోవాలంటే... తెలంగాణ ఎన్నికల్లో "పదేళ్ల అహకారం పోవాలి.. పదేళ్ల విధ్వంసం పోవాలి","మార్పు రావాలి - కాంగ్రెస్ కావాలి" అన్న నినాదాలు కూడా ప్రజల్లోకి చొచ్చుకుని వెళ్లాయి. కారు పంక్చర్ అయినట్లు చూపించిన యాడ్స్ కాంగ్రెస్ ను ప్రజలకు మరింత చేరువ చేశాయని టీడీపీ అధినేత చంద్రబాబు సయితం విశ్వసిస్తున్నారు. ఐదేళ్ల విధ్వంసం అంటూ యాడ్స్ రూపొందించాలని ఇప్పటికే కొన్ని కంపెనీలకు చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెబుతున్నారు. అలాగే ఫ్యాన్ రెక్కలు విరిగినట్లు కూడా ఈ యాడ్స్ ద్వారా చూపించి ప్రజలకు పార్టీని చేరువ చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. పాజిటివ్ యాడ్స్ కంటే ప్రజలను నెగిటివ్ యాడ్స్ నే ఎక్కువగా ఆకట్టుకుంటాయన్న విషయం తెలంగాణ ఎన్నికల్లో స్పష్టం కావడంతో టీడీపీ కూడా అదే బాటలో పయనిస్తుంది. నెగిటివ్ యాడ్స్ మాత్రమే కాకుండా టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ తో పాటు అనేక రకాలుగా ఇచ్చిన హామీలతో కూడా యాడ్స్ ను రూపొందించాలని నిర్ణయించారు. పాజిటివ్ వేలో వెళ్లేకంటే నెగిటివ్ తోనే వెళ్లడం మంచిదని టీడీపీ యూత్ వింగ్ కూడా సూచించడంతో ఆ దిశగా యాడ్స్ రూపొందిస్తున్నారని తెలిసింది. ఎటూ అధికార పార్టీ తాము అమలు చేసిన సంక్షేమ పథకాలను జనంలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుందని, వాటిని ఎండగడుతూ వ్యతిరేకంగా ప్రకటనలు రూపొందిస్తే అవి ఎక్కువ ఆకట్టుకుంటాయని సీనియర్ నేతలు కూడా భావిస్తున్నారు. అమరావతి ఈ ఐదేళ్లలో ఎలా నాశనం అయిందో కూడా ఈ యాడ్స్ ద్వారా తెలియజేయాలని చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. మద్యపాన నిషేధం చేస్తామని హామీ ఇచ్చి తుంగలో తొక్కినదానిని కూడా ప్రస్తావించనున్నారు. దుబాయ్ నుంచి ఏపీకి వచ్చిన మహిళ ఆటోలో ఇంటికి వచ్చి రహదారులు బాగాలేక నడుములు పోయినట్లు నటించిన యాడ్ ఒకటి వైరల్ అవుతుంది. ఇప్పటికే యాడ్స్ కు సంబంధించి షూటింగ్ ప్రారంభమయినట్లు ఒక సీనియర్ నేత తెలుగు పోస్ట్ కు తెలిపారు అయితే ఇప్పటికిప్పుడు కాకుండా ఎన్నికల సమయంలో నెగిటివ్ యాడ్స్ ప్లే అయ్యేలా చూడాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్లు చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసినా, కోర్టును ఆశ్రయించినా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, అందుకనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాతనే నెగిటివ్ యాడ్స్ ను ఎక్కువగా ప్లే చేయాలని నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఈ యాడ్స్ రూపకల్పనలో ఒక ముఖ్య పాత్రికేయుడు కూడా సలహాలు, సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. దీంతో హైదరాబాద్ లోని ఒక కంపెనీలో ఈ ప్రకటనలు తయారవుతున్నాయి. నోటిఫికేషన్ తర్వాత ఈ యాడ్స్ టీవీల్లో కనిపించేలా తెలుగు దేశం పార్టీ అధినేత ప్లాన్ చేశారు. మొత్తం మీద తెలంగాణలో కాంగ్రెస్ అనుసరించిన తరహాలోనే ఏపీలోనూ టీడీపీ వ్యవహరించాలని డిసైడ్ అయింది. ఇప్పటికే కొన్ని యాడ్స్ సోషల్ మీడియాలో దర్శనమిస్తుండటం విశేషం.

# వైసిపికి వరుస షాక్‌లు

**పార్టీకి, ఎంపికి రాజీనామా చేసిన ఎంపి**
**జగన్ నిర్ణయంతో లావు శ్రీకృష్ణదేవరాయులు రాజీనామా**

**గుంటూరు,యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** వైసీపీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. టికెట్ దక్కని నేతలు... పార్టీకి గుడ్ బై చెప్పేస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఒక్కొక్కరిగా పార్టీని వీడుతున్నారు. తాజాగా నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు వైసీపీకి రాజీనామా చేశారు. పార్లమెంట్ సభ్యత్వానికి సైతం గుడ్ బై చెప్పారు. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీచేసిన లావు శ్రీకృష్ణదేవ రాయలు... తొలిసారి ఎంపీగా గెలుపొందారు. ఈసారి గుంటూరు నుంచి పోటీ చేయాలని వైసీపీ హైకమాండ్ ఒత్తిడి చేయడంతో... పోటీ చేసేందుకు నిరాకరించారు. నర్సరావుపేట నుంచే పోటీ చేస్తానని...గుంటూరుకు మారేది లేదని తెగేసి చెప్పారు. వైసీపీ నర్సరావుపేట టికెట్ ఇవ్వకపోవడంతో...ఆ పార్టీకి రాజీనామా చేశారు. నర్సరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి కొత్త అభ్యర్థిని బరిలోకి దించాలని వైసీపీ హైకమాండ్ భావించింది. లావు శ్రీకృష్ణదేవరాయలును గుంటూరు నుంచి పోటీ చేయాలని సూచించింది. దీనికి అయన అంగీకరించలేదు. రాజకీయంగా కొత్త అనిశ్చితి ఏర్పడిందని, అందుకు తానే బాధ్యుడినని ప్రకటించారు లావు శ్రీకృష్ణదేవరాయలు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరి శంకరరావు...లావు



శ్రీకృష్ణదేవరాయలును కలిసేందుకు బయలుదేరారు. లావు శ్రీకృష్ణదేవరాయలు మార్చవద్దంటూ పల్నాడు జిల్లాకు చెందిన నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డిలు అధిష్ఠానాన్ని కోరారు. గత పది రోజులుగా అధిష్ఠానంతో సంప్రదింపులు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కూడా ఇదే విషయాన్ని చెప్పారు. ఇంతలోనే లావు శ్రీకృష్ణదేవరాయలు రాజీనామా చేశారు.



**తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** ఏపీలోని సెలబ్రిటీ నియోజకవర్గాల్లో ఒకటి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నగరి నియోజకవర్గం. టీడీపీ కంచుకోట లాంటి నియోజకవర్గంలో రెండు సార్లు రోజా గెలిచారు. మరి ఈ సారి గెలుస్తారా అంటే అసలు టిక్కెట్ ఇస్తారా అన్న చర్చ ఎక్కువ జరుగుతోంది. గత రెండు సార్లు ఆమె గెలవడానికి తమిళ ఓటర్లు కీలకం. ఇటీవల రజనీకాంత్ పై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి ఈ సారి వారినీ దూరం చేసుకున్నారు రోజా. ఇక సొంత నేతల సంగతి చెప్పాల్సిన పని లేదు. నియోజకవర్గంలో ఎవరితోనూ సఖ్యత ఉండని ఒకే ఒక్క నేత రోజా మంత్రి కావాలంటే ముందుగా ఎమ్మెల్యే కావాలి. ఎమ్మెల్యే అవ్వాలంటే నియోజకవర్గంలో పార్టీ నేతలందరితో సఖ్యతగా ఉండాలి. కానీ రోజా స్టైల్ వేరు. నగరి నియోజకవర్గంలో ఒక్క మండలం నేతతో కూడా ఆమె సఖ్యతగా ఉండరు. నగరి నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉన్నాయి. ఐదు మండలాలకు చెందిన ముఖ్య నేతలు ఆమెకు వ్యతిరేకమే. ఈ ఐదుమండలాల నేతల్లో ఇద్దరు రాష్ట్ర స్థాయి పదవులు ఉన్న వారున్నారు. మిగిలిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుకుంచారు. కానీ రోజా అయనకు వ్యతిరేక వర్గంగా మారిపోయారు.

గత రెండు సార్లు అందరూ కృషి చేసినా స్వల్ప తేడాతోనే రెండు సార్లు విజయం సాధించారు. నగరిలో తమిళ ఓటర్లు ఎక్కువగా ఉంటారు. రోజా భర్త సెల్వమణి తమిళుడు. ఈ తమిళ నేపథ్యం ఉపయోగపడింది. ఇటీవల రజనీకాం త్ పై ఆమె చేసిన వ్యాఖ్యలతో ఆ వర్గంలోనూ వ్యతిరేకత పెంచుకున్నా రు. గతంలోనే ఐదు మండలాల నేతలు సమావేశం పెట్టి.. ఇక మరోసారి రోజాకు చాన్సిస్తే గెలిపించే చాన్సే లేదని తీర్మానించుకు న్నారు. రోజాకు టిక్కెట్ నిరాకరించే ఉద్దేశంతోనే ఇలా వారిని ఎగదోస్తున్నారని రోజా వర్గీయుల్లో అనుమానాలు కూడా ఉన్నాయి. రోజా చేసే రచ్చ భయంతోనే టిక్కెట్ ఇచ్చే చాన్స్ రోజా.. జగన్ మోహన్ రెడ్డిపై నమ్మకంతో .. టీడీపీ వాళ్లను ఇష్టారీతిన తిట్టింది. పవన్ నూ వదల్లేదు. ఆమెకు వైసీపీ తప్ప మరో రాజకీయ వేదిక లేదు. ఉండదు కూడా. అలా అన్ని ఆప్షన్లను వదులుకుని ఉంటే.. ఇప్పుడు టిక్కెట్ నిరాకరిస్తారా అని ఆమె రెచ్చిపోతే? జగన్ రెడ్డి, సజ్జల రెడ్డి తట్టుకోలేరన్నది ఎక్కువ మంది భావన. అయితే చివరికి వేరే వారికి టిక్కెట్ ఇచ్చినా ఆశ్చర్యం లేదన్న వాదన వినిపిస్తోంది.



ఈ రోజుల్లో ఇల్లు కట్టుకోవాలన్నా.. కొనుక్కోవాలన్నా హోమ్ లోన్ తప్పనిసరి అయ్యింది. సాధారణంగా ఇతర లోన్లతో పోల్చితే దీనిలో వడ్డీ రేటు తక్కువ ఉండటంతో సులభవాయిదాలలో చెల్లించుకునే వెసులుబాటు ఉండటంతో అందరూ వీటిని వినియోగించుకుంటున్నారు. అయితే కొందరూ ఈ లోన్లు ముందస్తుగానే క్లోజ్ చేయడానికి ఇష్టపడుతున్నారు. తద్వారా ఈఎంఐల భారం తగ్గుతుందని భావిస్తున్నారు. వాస్తవానికి హోమ్ లోన్లు ఎక్కువ కాలానికి ఈఎంఐలు పెట్టుకునేందుకు అవకాశం ఇస్తుంది. అయితే మీకు దీని ద్వారా ఈఎంఐల భారం తగ్గినా వడ్డీ చెల్లించేది చాలా ఎక్కువ అవుతుంది. అసలు కన్నా వడ్డీనే ఎక్కువ అయిపోతోంది. దీని బారి నుంచి తప్పించుకునేందుకు అందరూ ప్రీ పే మెంట్ కోసం వెళ్తుంటారు. పైగా ఒకేసారి అప్పు మొత్తం చెల్లించినట్లయితే, మీరు అప్పుల సంకెళ్ల నుంచి విముక్తి పొందే అవకాశం ఉండటంతో దీనిని ఎక్కువ మంది వినియోగించుకుంటారు. ఇది ఆచరణీయమైన చెల్లించేయడం. ఇది రుణ భారాన్ని తగ్గిస్తుంది. గణనీయమైన డబ్బు పెట్టుబడి పెట్టినట్లయితే రుణం వ్యవధి తగ్గుతుంది. ముందు చెల్లించడం మంచిదే.. గృహ రుణాల గురించి మాట్లాడేటప్పుడు, ముందుగానే అదనపు చెల్లింపులు చేయడం మంచిదే. ఎందుకంటే ఇది దీర్ఘకాలంలో రుణ భారాన్ని తగ్గిస్తుంది. అదనపు మొత్తం చెల్లింపు రుణ వడ్డీ కంటే ప్రధాన రుణ మొత్తంగా మారుతుంది. సరళంగా చెప్పాలంటే, బాకీ ఉన్న లోన్‌లో తగ్గింపు ఆధారంగా, రాబోయే నెలల్లో వడ్డీ మొత్తం తగ్గించబడుతుంది. అయితే మీరు రుణాన్ని తిరిగే చెల్లించే సమయం కూడా మీకు ప్రయోజనాలు అందించడంలో సాయపడుతుంది. అధిక ప్రయోజనం చేకూరాలంటే ముందస్తు చెల్లింపు సమయం కూడా చాలా ముందే ఉండాలి. వడ్డీ రేటు.. బ్యాంక్ అధిక వడ్డీ రేటును వసూలు చేస్తున్నట్లయితే, మీ హోమ్ లోన్‌ను ముందస్తుగా చెల్లించడం మంచిది. దీంతో బ్యాంకుకు చెల్లించాల్సిన అప్పు కూడా తగ్గుతుంది. మిగులు నిధులు.. గుర్తుంచుకోవలసిన మరో అంశం మిగులు నిధుల మూలం (అదనపు నిధులు). మీ పొదుపు లేదా ఎమర్జెన్సీ ఫండ్‌లను నుంచి మీ హోమ్ లోన్‌ని తిరిగి చెల్లించడం తెలివైన ఆలోచన కాదు. ఆర్థిక అవసరం సమయంలో మిమ్మల్ని బలహీన స్థితిలో ఉంచవచ్చు.

# వారిద్దరిపై చర్చే..

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** రాజకీయాలలో పరస్పర అవసరాలు మాత్రమే ఉంటాయి. ఆ అవసరాలు ఉన్నంతవరకే ఉభయ కుశలోపరి అనే ప్రశ్నలుంటాయి. ఆ తర్వాత ఎవరి దారి వారిదే. అంటే పైకి నవ్వులు.. లోపల కత్తులు.. 2014లో జరిగినఎన్నికల్లో కేంద్రంలో బిజెపి, తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాయి. కొంతకాలం పాటు రెండు పార్టీల మధ్య స్నేహపూర్వక వాతావరణం కొనసాగింది. ఆ తర్వాత తేడా కొట్టింది. నువ్వెంత అంటేనువ్వెంత అనే స్థాయికి రెండు పార్టీలు చేరుకున్నాయి. ఈ పార్టీల రాజకీయాల్లో మొయినాబాద్ ఫామ్ హౌస్ వంటి ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అయితే అనూహ్యంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో తెలంగాణరాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయింది. కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని దక్కించుకుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన కొంతకాలం అనంతరం.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా ఉన్నారు. ఇద్దరు కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో రాష్ట్ర ప్రయోజనాల గురించిచర్చించారు. రేవంత్ రెడ్డి అడిగిన కొన్ని కోరికలను నరేంద్ర మోడీ మన్నించారు. కొన్ని పథకాలకు సంబంధించి నిధులు కూడా మంజూరు చేశారు. సహజంగానే కాంగ్రెస్ పార్టీ అంటే మండిపడే నరేంద్ర మోడీ.. రేవంత్ రెడ్డికలవగానే సానుకూలంగా స్పందించారు. భుజం తట్టి అభినందించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తమ తోడ్పాటు ఉంటుందని ప్రకటించారు.. అయితే ఇక్కడ వరకే మీడియాలో వచ్చింది.. వారి ముగ్గురి మధ్య ఏం చర్చజరిగింది? నరేంద్ర మోడీ రేవంత్ రెడ్డికి ఏం చెప్పారు? దానికి భట్టి ఏం సమాధానం చెప్పారు. అయితే ఇప్పుడు ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరిరాధాకృష్ణ ఇంటర్వ్యూ చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలను పంచుకున్నారు. సాధారణంగా ఇంటర్వ్యూలో కొన్ని సానుకూల ప్రశ్నలుంటాయి. కొన్ని అననుకూల ప్రశ్నలు కూడా ఉంటాయి. అయితే రేవంత్ రెడ్డి నిఇంటర్వ్యూ చేస్తున్నప్పుడు రాధాకృష్ణ మొదటి దానిని మాత్రమే ఎంచుకున్నారు. ఆ తర్వాత ఇద్దరి మధ్య జరిగిన ప్రైవేట్ సంభాషణలో రేవంత్ రెడ్డి కొన్ని విషయాలు చెప్పినట్టు తెలుస్తోంది. అయితే ఆ విషయాలుఇప్పుడు బయటపడుతున్నాయి. అందులో ప్రముఖమైనది తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితిని లేకుండా చేయడం.. అయితే ఇటీవల రేవంత్ రెడ్డి నరేంద్ర మోడీని కలిసినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్రసమితిని లేకుండా చేయండి.. కెసిఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాకూడదు. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీతో నాకు వైరుధ్యం ఉన్నప్పటికీ.. కెసిఆర్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో రాజకీయంగాబలపడకూడదు అని నరేంద్ర మోడీ చెప్పినట్టు తెలుస్తోంది.. అయితే నరేంద్ర మోడీ చెప్పినట్టు రేవంత్ రెడ్డి వింటే భారత రాష్ట్ర సమితి స్థానంలో భారతీయ జనతా పార్టీ బలపడుతుంది. భారతీయ జనతా పార్టీ బలపడితేరేవంత్ రెడ్డి పార్టీని వాళ్లు అధికారంలో సజావుగా ఉంచగలుగుతారా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. ఎందుకంటే కర్ణాటకలో ఉన్న సిద్ధరామయ్య ప్రభుత్వాన్ని తాము కూల్చివేస్తామని ఇప్పటికే అక్కడ భారతీయ జనతాపార్టీ నాయకులు ప్రకటిస్తున్నారు. మహారాష్ట్రలో ఏం జరిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మరి ఇలాంటి సమయంలో రేవంత్ రెడ్డి నరేంద్ర మోడీ చెప్పినట్టు చేస్తారా? లేక భారత రాష్ట్ర సమితిని తనకుప్రత్యర్థిగానే ఉంచుకుంటారా? ఒకవేళ భారత రాష్ట్ర సమితి ఆయనకు ప్రత్యర్థిగా ఉంటే రేవంత్ రెడ్డిని అంత సులువుగా పరిపాలన చేయనిస్తారా? మరి ఇన్ని ప్రశ్నల మధ్య రేవంత్ రెడ్డి ఎలాంటి అడుగులు వేస్తారో? సొంతపార్టీ నాయకులను ఎదురయ్యే నవాళ్లను ఎలా ఎదుర్కొంటారో? కాలమే సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

# దేశం కోసం రాజీపడని నేత సుభాష్

## నేతాజీకి ఘనంగా నివాళులు



న్యూఢిల్లీ, : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జనవరి 23, 1897న జన్మించారు. 1897లో, భారతదేశంలో ఒడిషాలోని కటక్ అనే పట్టణంలో జన్మించాడు. అతని తండ్రి జానకినాథ్ సుభాష్ చంద్రబోస్ లాయరు. తల్లి పేరు ప్రభావతి దేవి. సుభాష్ చంద్రబోస్ విద్యాభ్యాసం కటక్ లోని రావెన్షా కాలేజియేట్ స్కూల్ లోను, కలకత్తాలోని స్కాటిష్ చర్చి కాలేజిలోను, ఫిట్జ్ విలియమ్ కాలేజిలోను, అపై చైతన్య యూనివర్సిటీ ఉఐ యూనివర్సిటీలోను సాగింది. 1920 సంవత్సరంలో భారతీయ సివిల్ సర్వీసు పరీక్షలో నాలుగవ ర్యాంకు సాధించాడు. ఇంగ్లీష్ లో అత్యధిక మార్కులు వచ్చాయి. అయినా 1921 ఏప్రిల్ లో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఇండియన్ సివిల్ సర్వీసు నుండి వైదొలగి భారత స్వాతంత్య్ర సంగ్రామంలో పాల్గొన్నాడు. భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరి యువజన విభాగంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. ఏటా జనవరి 23న నేతాజీ జయంతిని పురస్కరించుకొని, కేంద్రం పరాక్రమ్ దివస్‌గా నిర్వహిస్తున్నది. బోస్ గొప్ప స్వాతంత్య్ర సమరయోధుడు. ఒక వైపు గాంధిజీ, నెహ్రు మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సాధించవచ్చు అని నమ్మి పోరాటం సాగిస్తుంటే, తాను మాత్రం సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి ఆచరణలో పెట్టిన మహనీయుడు. సుభాష్ చంద్రబోస్ మరణంపై పలువురు భిన్న అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. గాంధీతో సిద్దాంత పరమైన అభిప్రాయ బేధాలు ఉండటం వలన భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా రెండుసార్లు ఎన్నికైనా ఆ పదవికి రాజీనామా చేశాడు. గాంధీ అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని, పోరుబాట కూడా ముఖ్యమని సుభాష్ చంద్రబోస్ భావన. స్వంతంగా అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని స్థాపించాడు. దాదాపు 11సార్లు ఆంగ్లేయులు బోస్‌ని జైలులో బంధించారు. 1939లో రండవ ప్రపంచ యుద్ధం మొదలైంది. ఆంగ్లేయులను దెబ్బ తీయటానికి ఇది ఒక సువర్ణవకాశంగా భావించాడు. యుద్ధం ప్రారంభం కాగానే అతను ఆంగ్లేయులపై పోరాడేందుకు కూటమి ఏర్పాటు చేసే ఉద్దేశంతో రష్యా, జర్మన్,జపాన్ దేశాలలో పర్యటించాడు. జపాన్ సహాయంతో భారత యుద్ధ ఖైదీలు, రబ్బరు తోట కూలీలు,ఔత్సాహికులతో భారత జాతీయ సైన్యాన్ని ఏర్పాటు చేశాడు. జపాన్ ప్రభుత్వం అందించిన సైనిక, దౌత్య సహకారాలతో ఆజాద్ హింద్ ప్రభుత్వాన్ని సింగపూర్‌లో ఏర్పరచాడు. సుభాష్ చంద్రబోస్ రాజకీయ అభిప్రాయాలు, జర్మని మరియు జపాన్‌తో అతని మిత్రత్వంపై చరిత్రకారుల్లో భిన్న అభిప్రాయాలు ఉన్నాయి. కొందరు వీటిని విమర్శిస్తే, మరి కొందరు వాస్తవిక దృష్టితో చేసిన ప్రయత్నాలుగా సుభాష్ చంద్రబోస్‌ను అభిమానిస్తారు. అతని జీవితం లాగే మరణం కూడా వివాదాస్పదమైంది. 1945 ఆగస్ట్ 18లో తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ మరణించాడని ప్రకటించినప్పటికి, సుభాష్ చంద్రబోస్ ప్రమాదం నుంచి బయటపడి అజ్ఞాతంలోకి వెళ్ళాడని పలువురు నమ్ముతారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జ్ఞాపకార్థం..కార్యక్రమాలు చేపట్టారు. స్వాతంత్య్ర సమరయోధుడు నేతాజీ సుభాస్ చంద్రబోస్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. ఘనంగా నివాళులర్పించారు.

# ప్రత్యేకహోదా కోసం ఏం చేశారో చెప్పండి



***బిజెపికి ఊడిగం చేస్తున్న వారు ఎలా పోరాడతారు***
***ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో అధికార పార్టీ విఫలం***
***శ్రీకాకుళం పర్యటనలో వైఎస్ షర్మిల విమర్శలు***

**శ్రీకాకుళం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** ప్రత్యేక హోదా సాధిస్తామని అన్నవారు ఎక్కడ పోయారని పిసిసి చీఫ్ షర్మిల ప్రశ్నించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు బిజెపికి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ ప్రజలు బీజెపికి చెందిన ఒక్క ఎమ్మెల్యేను గాని ఎంపీని గానీ గెలిపించారా అని అడిగారు. కానీ 23 మంది లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులందరూ బీజేపీకి బానిసలు అయ్యారని ఘాటుగా స్పందించారు. ఏపీనీ ఈరోజు బీజేపీ ఏలుతోందన్నారు. ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వరని బీజేపీని జగన్ ఒక్కరోజైనా ప్రశ్నించింది లేదన్నారు. కేంద్రం మెడలు వంచైనా ప్రత్యేక హోదా తెస్తామన్నారు.. మరి ఇచ్చిన హామీ ఏమైంది.. దీనికి సమాధానం చెప్పాలని నిలదీశారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి రాజకీయంగా దూకుడు పెంచారు. ఇచ్చాపురం నుంచి తన యాత్రను చేపడతానన్నారు. అందులో భాగంగా ఇచ్చాపురంలో ప్రజలతో మమేకమయ్యారు. కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ పై కేసు పెట్టిందని ఆరోపిస్తున్నారు. కానీ అది నిజం కాదు. వాస్తవం వేరే ఉందన్నారు. సోనియా గాంధీ, రాజశేఖర్ రెడ్డిని ఎంతగా గౌరవిస్తుందో ఆమెను కలిసినప్పుడు నాకు అర్థం అయిందన్నారు. రాజీవ్ గాంధీ చనిపోయాక ఆయన పేరు కూడా సీబీఐ లిస్టులో చేర్చారు అన్నారు. ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలిసికూడా రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టగలనా అని తన చేతిలో చేయి పెట్టి కళ్ళల్లోకి చూసి చెప్పారన్నారు. ఇది తెలియక చేసిన పొరపాటు కావచ్చు, తెలిసి చేసింది అయితే కాదన్నారు. ఇది రాజశేఖర్ రెడ్డి రక్తం, రాజశేఖర్ రెడ్డి బిడ్డ చెబుతున్న మాట అని ప్రజలకు తెలియజేశారు. రాజశేఖర్ రెడ్డి ఏ రోజు బీజేపీ సిద్ధాంతాలతో ఏకీభవించలేదు. ఎందుకంటే బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని ఆరోపించారు. ఈరోజు ఏపీలో జరుగుతున్న పరిస్థితులు గమనిస్తే చాలా బాధాకరంగా ఉందన్నారు. అంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎమ్మెల్యేలందరూ బీజేపీకి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా ఆ పార్టీకి బానిసలు అయిపోయారని స్పందించారు. ఏపీ ప్రజలను కూడా ఆ పార్టీకి బానిసలు చేయాలని చూస్తున్నట్లు వివరించారు. అంధ్రప్రదేశ్ మేలు కోరుకుంటున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రాజశేఖర్ రెడ్డి గారి ఆఖరి కోరిక రాహుల్ గాంధీని ప్రధాని చేయడం అని పేర్కొన్నారు. మనసుపెట్టి ప్రజలంతా ఆలోచించండి.. రాజశేఖర్ రెడ్డి బిడ్డను ఆశీర్వదించండని కోరారు.

# భారత్ తో పాటు తెలంగాణ వికాసానికి కేంద్రం కృషి

## వికసిత భారత్ కార్యక్రమంలో అధికారుల వెల్లడి

**నెక్కొండ యదార్థవాది ప్రతినిధి, జనవరి 23:** భారతదేశ అభివృద్ధి తో పాటు తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇందుకోసం తెలంగాణ రాష్ట్రంలో భారత్ తో పాటు కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టిందని ఆయా పథకాలకు సంబంధించిన శాఖల అధికారులు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పనికర గ్రామంలో మంగళవారం వికసిత భారత్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పింగిలి విజయ మోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్ఈడి స్క్రీన్ పై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పలు పథకాలను దృశ్య రూపంగా ప్రజలకు చూపించారు. అనంతరం ప్రజలకు ఒక్కో శాఖ అధికారులు కేంద్ర ప్రభుత్వం దేశంలో రాష్ట్రంలో ప్రవేశపెట్టిన పలు పథకాలు దానివల్ల ప్రజలకు ఉపయోగం ఎంతమందికి ఉపయోగపడుతుంది వివరించారు. 11.52 లక్షల ఉత్సవాల గ్యాస్ కలెక్షన్లు పేద మహిళలకు పొగ నుండి విముక్తి కల్పించారని గ్యాస్ ప్రతినిధి కుంట మధు తెలిపారు. సొంతింటి కల సహకారంకై 2.33 లక్షలకు పైగా గృహాలు మంజూరు చేశారని, అలాగే శుద్ధమైన సురక్షితమైన తాగునీటి సదుపాయంకై 54 లక్షల కుళాయి కనెక్షన్లు ప్రజలు కల్పించిన ప్రభుత్వం, అణగారిన వర్గాలకు సామాజిక భద్రతకై పీఎం జన్ ధన్ యోజన కింద 1.13 కోట్ల బ్యాంకు ఖాతాలు ప్రారంభించారని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన కింద 60 లక్షల పాలసీలు నమోదు చేసుకుని అటల్ పెన్షన్ యోజన కింద 19 లక్షల మందికి చందాలు ఇవ్వడమైందని అలాగే అటల్ పెన్షన్ యోజన కింద 19 లక్షలమంది చంద్రధారులుగా నమోదయినారని వీటితోపాటు అటల్ పెన్షన్ యోజన పథకం కింద 1900000 మంది చందాదారులుగా నవోదయనారని వీటితోపాటు పిఎం స్వామి ది యోజన పథకం కింద 3.75 లక్షల మంది లబ్ధిదారులకు నిర్వహణ మూలధనం కింద 881 కోట్లు సౌకర్యం కల్పించారని,తో ప్రపంచంలోని అతి పెద్ద పథకం ఆయుష్మాన్ భారత్ పీఎం ఆరోగ్య యువజన ఏటా కుటుంబానికి 5 లక్షల ఆరోగ్య భీమా ఈ పథకం కింద 75.77 లక్షల పైగా ఆయుష్మాన్ కార్డులు భారత ప్రభుత్వం విడుదల చేసిందని, 5,213 ఆరోగ్య శ్రేయో కేంద్రాలు ప్రారంభించడం ద్వారా తెలంగాణ ప్రజలకు ఉచిత సార్వత్రిక ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుతున్నాయని, పేద ప్రజలకు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరలు నాణ్యమైన ఔషధాలు మందులు లభ్యత కోసం రాష్ట్రంలో 186 ఔషధ దుకాణాలు పనిచేస్తున్నాయని ఇంచార్జ్ మెడికల్ అధికారిణి డాక్టర్ రమ్య తెలిపారు. దీంతోపాటు పీఎం ముద్ర యోజన ప్రధానమంత్రి ఉజ్వల యోజన సుకన్య సమృద్ధి యోజన పలు పథకాలు ప్రవేశపెట్టిందని రైతన్నల సంక్షేమాని కోసం పీఎం కిసాన్ దేశంలోని తొలిసారిగా రైతన్నల ఖాతాలో 6000 ప్రత్యక్ష ఆదాయం మద్దతు సహాయం అందిస్తున్నదని,38.34 లక్షల మంది రైతులకు యెట 9.545 కోట్ల మీద యావత్ భారతదేశం లో రైతన్నలకు అందిస్తున్నారని అలాగే 5,967 ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేశారని, దీంతోపాటు ఆహార భద్రతకు భరోసా పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యువజన కింద ఉచితంగా ఒక వ్యక్తికి ఐదు కేజీల బియ్యం అందిస్తున్నారని దీని ద్వారా, 35.21 లక్షల టన్నులకు పైగా హారదాన్యం పంపిణీ చేస్తుందని ఏప్రిల్ 2020 నుండి అక్టోబర్ 2023 వరకు ఈ విధానం కొనసాగిస్తూ మళ్లీ కొనసా మరో సంవత్సరం పొడిగించాలని భక్తులు తెలిపారు. స్వదేశీ దర్శన్ పథకం కింద తెలంగాణలో ఇతివృత్తి ఆధారిత పర్యటక సర్క్యూట్ల అభివృద్ధికి 268.39 కోట్లు కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మంజూరు చేసిందని, ఇందులో భాగంగా మహబూబ్నగర్ జిల్లాలో పర్యటక సర్కిల్ అభివృద్ధికి గాను 91.62 కోట్లు మంజూరు చేశారని, అలాగే వరంగల్ ఉమ్మడి జిల్లా ములుగు లక్నవరం మేడారం తాడ్వాయి దామరవి మల్లూరు గోగత జలపాతాల గిరిజన అభివృద్ధిగా ఏర్పాటు చేసి 79.87 కోట్లు మంజూరు చేసిందని, అలంపూర్ జోగులాంబ ప్రాజెక్టుపై 36.73 కోట్ల మంజూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం వద్ద తీర్థయాత్ర మౌలిక సదుపాయాల కల్పన కోసం 41.38 కోట్లు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మంజూరు చేసిందని, తెలంగాణలో 2500 కిలోమీటర్లకు పైగా పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం చేశారని తెలంగాణ వ్యాప్తంగా ప్రాంతీయ అనుసంధానంలో, తెలంగాణ ప్రజలకు అత్యధిక ఆరోగ్య సంరక్షణ సదుపాయాల కల్పనకై బీబీనగర్లో ఏఎంసీ నిర్మాణం కాజీపేటలో 500 కోట్ల విలువైన రైల్వే తయారీ యూనిట్ ఏర్పాటు హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టుతో రోజువారి ప్రయాణికులకు చిక్కులేని ప్రయాణ సదుపాయంకై నగర రోడ్ల రద్దీన్ తగ్గించాలని కోసం మెట్రో ఏర్పాటల్లో కేంద్ర ప్రభుత్వమే కీలక పాత్ర పోషిస్తున్నదని, ప్రజలకు వక్తలు నెక్కొండ ఎస్బిఐ మేనేజర్ మహేష్ మెహతా, ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమలత, చెరుకు కళ్యాణ్ ,తదితరులు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు ఆయా శాఖల అధికారులు ప్రజలకు వివరించారు. డ్రోన్ల సహకారంతో రైతులు వారి పంట పొలాల్లో క్రిమిసంహారక మందులు ఎలా పిచికారి చేయాలో డెమో క్లాసులు తొ వినియోగం రైతులకు వివరించారు.

అందిన అహ్వానంపై కాంగ్రెస్ నాయకత్వం వెంటనే ఒక నిర్ణయం తీసుకోలేకపోయింది. ఈ దశాబ్దాల కాలపు నూటొక్క వైఫల్యాల నుంచి కాంగ్రెస్ పార్టీ ఈ రోజుకు కూడా కోలుకోలేదు. ఇప్పటికీ వారికి సెక్యులరిజం నిర్వచనంపైగాని, దాని అచరణపై గాని స్పష్టత లేదు. అందరి అభివృద్ధి, అందరి సంక్షేమం, సమర్థవంతమైన పాలనపై విధానాలు లేవు, చిత్తశుద్ధి లేదు. ఓట్ల కోసం రకరకాల సరికొత్త డ్రామాలు తప్ప. అయోధ్యపై నాయకత్వానిది డైలమా, అస్పష్టత అయితే అదే పార్టీ నాయకులు వేర్వేరు స్వరాలతో మాట్లాడుతుండటం వెనుక ఈ విధమైన దశాబ్దాల వైఫల్యాలు మూల కారణంగా ఉన్నాయి. పార్టీ ప్రస్తుత నాయకత్వం బలహీనమైనది గనుక ఈ చారిత్రక వైఫల్యాలు కాంగ్రెస్‌ను భవిష్యత్తులోనూ వెంటాడుతూనే ఉంటాయి. అయోధ్య గురించిన చర్చ ఎప్పటినుంచో ఉన్నదే అయినా, తమకు అందిన అహ్వానంపై కాంగ్రెస్ నాయకత్వం వెంటనే ఒక నిర్ణయం తీసుకోలేకపోయింది. దానినిబట్టే ఈ విషయమై పార్టీకి ఒక డైలమా ఎదురైనట్టు అందరికీ అర్థమైంది. కాంగ్రెస్ తనను తాను సెక్యులర్‌గా ప్రకటించుకున్నందున వాస్తవానికి ఎటువంటి డైలమా ఉండకూడదు. అయోధ్య అహ్వానం రాగలదన్నది ముందే తెలిసిన విషయమైనప్పుడు, నిర్ణయం కూడా ఎంతో ముందుగానే తీసుకొని ఉండవలసింది. కానీ, అ పని ఎందుకు చేయలేకపోయింది? చివరికి, తాము రామునికి గాని, అలయానికి గాని వ్యతిరేకం కాదని, అ కార్యక్రమాన్ని బీజేపీ ఒక రాజకీయ కార్యక్రమంగా మార్చినందున, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో లాభపడజూస్తున్నందున, అహ్వానాన్ని తిరస్కరిస్తున్నామని వివరించబూనింది. అయోధ్య కార్యక్రమాన్ని బీజేపీ రాజకీయం చేయటం, ఎన్నికల కోసం ఉపయోగించుకొనజూడటం నిజం. అందులో రహస్యం లేదు, కొత్త విషయం కూడా లేదు. వారు అయోధ్యను కేంద్రం చేసుకొని గాని, హిందూ మత సంబంధమైన అనేక ఇతర అంశాలను ఉపయోగించుకుంటూ గాని ఈ తరహా పనులు కొన్ని దశాబ్దాలుగా చేస్తున్నారు. అంతిమంగా హిందూ రాష్ట్ర స్థాపన తమ లక్ష్యమని బీజేపీ అధికారికంగా ప్రకటించకపోయినా (అందుకు రాజ్యాంగ పరిమితులు, చట్టపరమైన పరిమితులున్నందున), అ పార్టీ మాతృసంస్థ అయిన ఆర్ఎస్ఎస్ లక్ష్యం వందేండ్లుగా అదే. గతంలో జనసంఘ్, తర్వాత బీజేపీ చేస్తున్నది రాజ్యాధికారాన్ని ఉపయోగించుకొని అందుకు మార్గాన్ని సుగమం చేస్తూ పోవటమే. ఇదంతా కాంగ్రెస్‌కు సైతం మొదటినుంచీ తెలుసు. అదే అజెండాను బీజేపీ ఇప్పుడు అయోధ్య అనే సాధనం ద్వారా మరికొంత ముందుకు తీసుకుపోజూస్తున్నది. సెక్యులరిజం అనే దృక్పథాన్ని, అ పేరిట కాంగ్రెస్‌తో సహా అనేక మధ్యేమార్గ పార్టీలు, వామపక్షాలు తీసుకునే వైఖరులను బాహాటంగా ఖండిస్తున్నది.

ఇదంతా మనం చిరకాలంగా చూస్తున్నదే. అదే స్థితి ఇప్పుడు అయోధ్య సందర్భంగా మరొకసారి ముందుకువస్తున్నది. అయితే, దీనంతటికి భిన్నంగా కాంగ్రెస్ చెప్తూ వస్తున్నది, చేస్తూ వస్తున్నది ఏమిటి? సెక్యులరిజాన్ని నిలబెట్టడానికి గాని, హిందూ మతతత్త ప్రకటించింది. తర్వాత అ మాటను రాజ్యాంగంలో చేర్చింది. అంతవరకు పార్టీ విధానం పూర్తిగా సమర్థించదగినదే. దేశ జనాభా స్థితిగతులను బట్టి, దేశ విభజన పరిస్థితులను బట్టి, దేశం అధునిక ప్రజాస్వామ్య మార్గంలో పురోగమించవలసిన లక్ష్యాలను బట్టి అది సరైన నిర్ణయమే. కానీ, సెక్యులరిజం అనే మాటను నిర్వచించటంలో, అచరించటంలో తొలుతనే సమస్యలు ఎదురయ్యాయి. మనది మతాతీత వ్యవస్థా లేక, సర్వమత సమభావనా వ్యవస్థా అన్నది మొదటి చర్చ అయింది. అ చర్చల వివరాల్లోకి పోలేముగాని మొత్తానికి అదొక అస్పష్ట నిర్వచనంగా మిగిలిందని గుర్తించాలి. అ కారణంగా అచరణ కూడా అస్పష్టమైన విధంగానే సాగింది. ఇందువల్ల అసలు సమస్య ఎక్కడ వచ్చిందంటే, మనది ఎవరు అవునన్నా కాదన్నా హిందూ మెజారిటీ దేశం అయినందున, ఈ అస్పష్టతలు క్రమక్రమంగా కాంగ్రెస్ డైలమా లకు, బీజేపీకి పరిస్థితులు అనుకూలం కావటానికి వీలు కల్పించాయి.

యథాతథంగా ఈ నిర్వచన అస్పష్టతలు, అ ప్రకారం అచరణ అస్పష్టతలు ఇందుకు ఒక కారణమైతే, అంతకన్న అనేక రెట్లు కారణమైన విషయం మరొకటి ఉంది. అది, మన దేశంలో సెక్యులరిజం అనేది సరైన పునాదులపై నిలబడేందుకు, బలంగా నిర్మాణమయ్యేందుకు చేయవలసిందేమిటనే అవగాహన గాని, వ్యూహం గాని, అందుకు తగిన అచరణగాని కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ లేవు. ఇటువంటి అవగాహనకు, వ్యూహానికి, అచరణకు ఇరుసుగా పనిచేసే అతి కీలకమైన అంశం అన్నివర్గాల అభివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం, సమర్థవంతమైన పరిపాలన. కాంగ్రెస్ నాయకత్వం ఈ విషయాల్లో విఫలం కావటానికి, అందుకు పర్యవసానంగా సెక్యులర్ ప్రకటనల వైఫల్యానికి అవినాభావ సంబంధం ఉన్నది. ఈ వైఫల్యాలన్నింటి ఫలితంగా అన్ని విధాలుగానూ ఒక పెద్ద శూన్యం ఏర్పడి, అ శూన్యంలోకి బీజేపీ విజయవంతంగా ప్రవేశించింది.

వరుసగా కొన్ని దశాబ్దాల పాటు పరిపాలించి కూడా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమాలే మౌలికంగా అరకొరగా మిగిలాయి. కనుక అన్నివర్గాల అభివృద్ధి అనేది గాని, అన్నివర్గాల సంక్షేమం అన్నది గాని కూడా అరకొరగానే ఉండిపోయాయి. మరొకవైపు సమర్థవంతమైన పరిపాలనా లేకపోయింది. ఇవి చాలవన్నట్టు విపరీతమైన అవినీతి, నిరుద్యోగం, పేదరికం, పైనుంచి కిందివరకు దోపిడీ. ఈ స్థితికి, సెక్యులరిజానికి, బీజేపీ బలోపేతం కావటానికి గల కార్యకారణ సంబంధాన్ని సూక్ష్మంగా ఒక మాటలో చూద్దాం. అభివృద్ధి, సంక్షేమం, పరిపాలనా వైఫల్యాల చెడు ప్రభావాలు హిందువులపై, ముస్లింలపై కూడా ఉన్నాయి. మతాలతో సంబంధం లేకుండా అందరిపై గల ప్రభావాల గురించి అనేక అధ్యయనాలున్నాయి. ముస్లింల విషయమై జస్టిస్ రాజేంద్ర సచార్ ప్రత్యేక నివేదిక ఉన్నది. అయినప్పటికీ తమ వెనుకబాటుకు కాంగ్రెస్ తదితర పార్టీలు ముస్లింలను 'బుజ్జగించట'మే కారణమని హిందువులను నమ్మించేందుకు బీజేపీకి మంచి అవకాశం లభించింది. అందుకు సంక్షేమం, పరిపాలన విషయాల్లో సంతృప్తిగా ఉంచటం. ఇంచుమించు అన్నింటికి, దాదాపు అన్ని పరిస్థితుల్లో అదే పునాది అవుతుంది. అసాధారణ పరిస్థితులు ఏవైనా తలెత్తితే తప్ప. కానీ కాంగ్రెస్ వరుస వైఫల్యాలు మనకు తెలిసినవే.

ఈ వైఫల్యాల వల్లనే అ పార్టీ పరాజయాలు నెహ్రూ జీవించి ఉన్నప్పుడు 1957 ఎన్నికల నుంచే మొదలయ్యాయి. 1960లలో శ్రామికులు, యువకుల అశాంతి, నక్సలిజం, 1970లలో ప్రాంతీయ పార్టీల రాక, ఎమర్జెన్సీ వంటివాటితో మరిన్ని కాంగ్రెస్ పరాజయాలు నమోదయ్యాయి. గమనించదగినదేమంటే, ఈ ప్రతికూల పరిస్థితుల్లో ఎన్నికల గెలుపు ఒక జీవన్మరణ సమస్యగా మారిన కాంగ్రెస్ పార్టీ నిజంగానే ముస్లింల బుజ్జగింపు విధానాన్ని అనుసరించింది. వాస్తవానికి చేయవలసింది అభివృద్ధి, సంక్షేమం, పరిపాలనా రంగాలలో గల వైఫల్యాలను సరిదిద్దుకొని హిందువులు, ముస్లింలనే తేడా లేకుండా అందరినీ బాగు పరచటం. అందరి మద్దతు సంపాదించటం. అ విధంగా సెక్యులరిజాన్ని కూడా నిలబెట్టడం. కానీ అ పనిచేయలేదు. విచిత్రం ఏమంటే, ఎన్నికల భయంలో ఒకవైపు ముస్లింల బుజ్జగింపుతో వారిని ఓటు బ్యాంకుగా మార్చుకొనజూస్తూ, దానిపై విమర్శలు రావటంతో హిందువుల ఓట్ల కోసం భయపడి సాఫ్ట్ హిందూత్వ కార్డును ఉపయోగించటం కూడా మొదలుపెట్టారు. అదొక డబుల్ గేమ్ అయి క్రమంగా రెండూ దెబ్బతీసాయి. బుజ్జగింపు గురించిన విమర్శలను బీజేపీ చేయగా, కొన్నాళ్లకు స్వయంగా ముస్లింలు కూడా కాంగ్రెస్ తమ అభివృద్ధికి చేయవలసింది చేయక బీజేపీ బూచిని చూపి ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నదని అక్షేపించసాగారు.

ఈ వైఫల్యాలు, డైలమాలు, ఎన్నికల భయాల మధ్య రాజీవ్‌గాంధీ ప్రభుత్వం అటు బుజ్జగింపులు, ఇటు సాఫ్ట్ హిందూత్వ చక్రాల మధ్య నలుగుతూ అయోధ్య అలయం తాళాలు తెరిపించింది. శిలాన్యాస్‌ను అనుమతించింది. మరొకవైపు షా బానో కేసులో ముస్లింల బుజ్జగింపును పరాకాష్ఠకు తీసుకువెళ్లింది. చివరికి ఎవ్వరినీ సంతోషపెట్టలేక బోర్లా పడింది. హిందువులు బీజేపీ వైపు మళ్లటం మొదలవగా, ముస్లింలు కుల పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, నేషనల్ ఫ్రంట్ వంటి జాతీయ వేదికల వైపు చూడసాగారు. కాంగ్రెస్ పాలనలోనే బాబ్రీ విధ్వంసం ఈ పరిణామాలకు మరొక పరాకాష్ఠ అయింది. ఈ దశాబ్దాల కాలపు నూటొక్క వైఫల్యాల నుంచి కాంగ్రెస్ పార్టీ ఈ రోజుకు కూడా కోలుకోలేదు. ఇప్పటికీ వారికి సెక్యులరిజం నిర్వచనంపైగాని, దాని అచరణపై గాని స్పష్టత లేదు. అందరి అభివృద్ధి, అందరి సంక్షేమం, సమర్థవంతమైన పాలనపై విధానాలు లేవు, చిత్తశుద్ధి లేదు. ఓట్ల కోసం రకరకాల సరికొత్త డ్రామాలు తప్ప. అయోధ్యపై నాయకత్వానిది డైలమా, అస్పష్టత అయితే అదే పార్టీ నాయకులు వేర్వేరు స్వరాలతో మాట్లాడుతుండటం వెనుక ఈ విధమైన దశాబ్దాల వైఫల్యాలు మూల కారణంగా ఉన్నాయి. పార్టీ ప్రస్తుత నాయకత్వం బలహీనమైనది గనుక ఈ చారిత్రక వైఫల్యాలు కాంగ్రెస్‌ను భవిష్యత్తులోనూ వెంటాడుతూనే ఉంటాయి.

నాగర్ కర్నూల్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 23: యాసంగి పంటలకు సాగు నీరు అందించాలనీ ,యాపట్ల ఉప సర్పంచ్‌పబ్బతి అజయ్ మంగళవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్టులను నమ్ముకుని రైతులు చెరువు ల కింద యాసంగి సీజన్ లో వరి పంట మరియు వేరుశనగ, తదితర పంటలు వేసుకున్నారు ఇప్పుడు పైర్లు అన్ని పొట్టతో ఉన్నాయి.. కాబట్టి చెరువులల్లో నీళ్ల లేకపోవడంతో రైతులు వేసిన పంటలు అన్ని ఎండిపోయే ప్రమాదం ఉన్నది.కావున కృష్ణానది బేసిన్ లో ఉన్న బ్యాక్ వాటర్ ని వీలైనంతవరకు కాలువల ద్వారా చెరువులకు నింపి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మరణం లేని మహావీరుడు నేతాజీ

### ఏబివిపి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్



పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 23: మరణం లేని మహావీరుడు, భరత మాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్పూర్తిగా దేశంకోసం యువత తెగించి పోరాడాలని అఖిల భారతీయ విధ్యార్థి పరిషత్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ పిలుపునిచ్చారు. నేతాజి 127వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఏబివిపి పెద్దపల్లి నగర శాఖ అద్వర్యంలో పరాక్రమ దివస్ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య ఉధ్యమంలో బ్రిటీష్ పాలకుల గుండెల్లో సింహం వలే నిద్రించారని తెలిపారు. నాకు రక్తాన్నివ్వండి, మీకు దేశాన్నిస్తాను అంటూ యువతలో స్వతంత్ర్య కాంక్షను రగిలించిన స్పూర్తిప్రధాతగా అభివర్ణించారు. జైహింద్ నినాదంతో నరనరాన దేశభక్తిని నింపి, అజాద్ హింద్ ఫౌజును స్తాపించిన నేతాజీ చరిత్రను ప్రతీ ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ నగర కార్యదర్శి అజయ్, జోనల్ ఇన్చార్జ్ అరవింద్, నాయకులు సాయి తేజ, శ్రీ దత్త, గణేష్, మధుకర్, బన్నీ, అభిరామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## జై హింద్ నినాదాన్ని ఆయుధంగా మలిచిన గొప్ప వ్యక్తి

### అజాద్ హింద్ ఫౌజుతో అఖండ భారతావనికి సైనికుడిగా నిలిచిన వ్యక్తి



కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 23: జై హింద్ నినాదాన్ని అయుధంగా మల్చిన వీర చంద్రుడు సుభాష్ చంద్రబోస్ అని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి వారి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడువైనాల రాజు మాట్లాడుతూ దేశ దాస్య సుంకలాలు తెంచాలని దేశ పౌరులందరికీ ఏకతాటిపైకి తెచ్చి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప స్వతంత్ర సమరయోధుడు యువకులంతా మీ రక్తాన్ని ధారపోయండి నేను మీ దేశానికి స్వాతంత్రాన్ని తీసుకొస్తాను అని రగిలించి జైహింద్ నినాదాన్ని ఒక అయుధంగా మలిచిన గొప్ప యోధుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు కమాన్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొంతం శ్రీనివాస్ గుండారం గ్రామ సర్పంచ్ అకుల ఓదెలు జిల్లా కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాడిపల్లి సుమన్ పిడుగు స్వామి గుండా నరసన్న బుర్ర సత్యం బుద్దుల రవీందర్ ఇరుగురాల కుమార్ ధోనికైనా అఖిల్ కామెరనరేష్ రేవెల్లి శివకుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బొత్సకు బాగోలేదా



విజయనగరం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23: మంత్రి బొత్స సత్యనారాయణ కంచుకోట చీపురుపల్లిలో ఎదురీదుతున్నారు. అయన ఇతర మండలాల్లో వెనుక బడినా మొరకముడిదాం అనే మండలంలో భారీ మెజార్టీ వస్తుంది. ఈ కారణంగా అయన స్వల్ప తేడాతో అయినా బయటపడుతూ వస్తున్నారు. కానీ ఈ సారి అ మొరకముడిదాం మొత్తం ఈ సారి బొత్సకు మూడిందన్న సంకేతాలు పంపుతోంది. పార్టీ క్యాడర్ అంతా గుడ్ బై చెప్పి టీడీపీలో చేరుతున్నారు. వారిని అపేందుకు బొత్స మేనల్లుడు చేస్తున్న ప్రయత్నాలు వికటిస్తున్నాయి. వారం రోజుల కిందట మండలంలో మేజర్ పంచాయతీ అయిన సోమలింగాపురం వైసీపీ నేతలంతా టీడీపీలో చేరిపోయారు. గురువారం చంద్రబాబు సమక్షంలో కోట్ల సుగుణాకర్ రావు అనే నేతతో పాటు మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు కూడా టీడీపీలో చేరారు. సుగుణాకర్ రావు పార్టీ మారడం బొత్సకు పెద్ద దెబ్బని భావిస్తున్నారు. అయనను అపేందుకు అన్ని ప్రయత్నాలు చేసినా ప్రయోజనం లేకపోయింది. బొత్సకు ఏకపక్షంగా ఓట్లేసే గ్రామాల్లో ఇప్పుడు రెండు వర్గాలయ్యాయి. మరో వైపు టీడీపీ తరపున యువ నాయకుడు కిమిడి నాగార్జున సామాన్యుల్లో సామాన్యుడిగా తిరుగుతున్నారు. ప్రతీ గ్రామానికి వెళ్తున్నారు. అందర్నీ పలకరిస్తున్నారు. ఉన్నత చదువులు చదివి అమెరికాలో మంచి ఉద్యోగం చేసుకుంటున్న అయన రాజకీయాల కోసం అన్నీ వదిలేసి వచ్చారు. ప్రభుత్వ నిర్వాకాలపై పోరాడుతున్నారు. మాజీ మంత్రి కిమిడి మృణాళిని కుమారుడు నాగార్జున. గత ఎన్నికల్లో చివరి క్షణంలో టిక్కెట్ దక్కించుకుని పోటీ చేశారు. ఓడిపోయినా నియోజకవర్గాన్ని అంటి పెట్టుకుని ఉన్నారు. అ ప్రయత్నాలు ఫలించే సూచనలు కనిపిస్తున్నాయి.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బొత్స సత్యనారాయణకు...నియోజకవర్గంలో సొంత పార్టీ నేతలే ఝలక్ ఇస్తున్నారు. అధికార పార్టీకి గుడ్ బై చెప్పి... ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పేసుకుంటున్నారు. బొత్స సత్యనారాయణ గెలుపులో కీలకంగా ఉన్న మెరకముడిదాం మండలంలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. చీపురుపల్లి మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు, కోట్ల సుగుణాకరరావు తీర్థం పుచ్చుకున్నారు. గద్దే బాబురావు... 1994,1999లో చీపురుపల్లి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా పనిచేశారు. గత ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు.అటు కోట్ల సుగుణాకరావు...విజయనగరం జిల్లా వయోజన విద్యా శాఖ ఉప సంచాలకుడిగా పనిచేశారు. ఇటీవల స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. సుగుణాకరరావు తండ్రి కోట్ల సన్యాసి అప్పలనాయుడు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో చీపురుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1962 ఎన్నికల్లో సన్యాసి అప్పలనాయుడు స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. కోట్ల సుగుణాకరరావు కుటుంబానికి చెందిన వ్యక్తులే మెరకముడిదాం మండల జడ్పీటీసీ సభ్యులుగా, మండలాధ్యక్షులుగా పనిచేశారు. మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావుకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండటంతో...చీపురుపల్లిలో తెలుగుదేశం పార్టీ బలపడుతుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. పలు పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీలు...వైసీపీ వీడి తెలుగుదేశం తీర్థం పుచ్చుకుంటున్నారు. బొత్స అనుచరులు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా...వలసలు మాత్రం అపలేకపోతున్నారు. కోట్ల సుగుణాకరరావుకు జిల్లా వ్యాప్తంగా బంధుత్వాలు, విస్తృత పరిచయాలు ఉన్నాయి. సుగుణాకరరావు బాటలోనే మరికొందరు నేతలు పయనించే అవకాశం ఉంది. బొత్స సత్యనారాయణకు చీపురుపల్లి నియోజకవర్గం పెట్టని కోట. ప్రస్తుతం జగన్ కేబినెట్ లో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అంతకుముందు మున్సిపల్ మంత్రిగా పని చేశారు. బొత్స సత్యనారాయణ ...బొబ్బిలి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి 1999లో ఎంపీగా గెలుపొందారు. 2004 నుంచి 2019 వరకు నాలుగు సార్లు ఎన్నికలు జరిగితే...2014లో మాత్రమే ఓటమి పాలయ్యారు. 2004, 2009లో కాంగ్రెస్ తరపున, 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాల్లో భారీ పరిశ్రమలు, పంచాయతీరాజ్, గృహ నిర్మాణ, రవాణా, మార్కెటింగ్ శాఖల మంత్రిగా పనిచేశారు. అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. చీపురుపల్లి నియోజకవర్గంలో మూడు సార్లు గెలిచిన ఏకైక రాజకీయ నేత. రాష్ట్ర రాజకీయాల్లో కీలకనేతగా ఎదిగారు. విజయనగరం జిల్లాలో ఏ పార్టీ మెజార్టీ నియోజకవర్గాల్లో గెలుపొందాలన్న...బొత్స సత్యనారాయణ సపోర్టు తీసుకోవాల్సిందే. అంతలా విజయనగరం జిల్లాపై పట్టుబిగించారు.


## శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం పలికిన మక్కాన్సింగ్ సూర సమ్మయ్య...

కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 23: తెలంగాణ పెట్టుబడిల కోసం విదేశీ పర్యటనకు వెళ్లి హైదరాబాదుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వచ్చిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఘన స్వాగతం పలికారు. విదేశీ పర్యటనను దిగ్విజయంగా ముగించుకొని నేడు స్వదేశానికి ఎఐసిసి కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఘన స్వాగతం పలికారు. వారి వెంట పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలారి శంకర్ , గండికోట వెంకటేష్,సూర సంతోష్, ప్రవీణ్,రాజు తదితరులు పాల్గొన్నారు.




ఇటీవలే గుంటూరు కారం సినిమా విజయంతో జోరుమీదున్న సూపర్ స్టార్ మహేశ్‌బాబు ఎస్ఎస్ఎంబీ 29 తో బిజీ అవబోతున్నాడని ఇప్పటికే వార్తలు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి. తాజాగా ప్రిన్స్ అభిమానులకు మంచి కిక్కిచ్చే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఎస్ఎస్ఎంబీ 29కు సంబంధించి డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ ఏడాది ఉగాది నుంచి రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు కానుందట. అంతేకాదు ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఎస్ఎస్ఎంబీ 29 స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశానని, ఇందులో పాపులర్ హాలీవుడ్ యాక్టర్ కూడా నటించే అవకాశాలున్నాయని రైటర్ విజయేంద్రప్రసాద్ హింట్ కూడా ఇచ్చేశారు. ఈ చిత్రాన్ని 2026 ఉగాది కానుకగా విడుదల చేయనున్నట్టు సమాచారం. యాక్షన్ డ్రామా నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కించబోతున్న ఈ మూవీలో హిందీ యాక్టర్లతోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న స్టార్ యాక్టర్లను తీసుకోవాలని ఎలాన్ చేస్తున్నట్టు ఇప్పటికే నెట్టింట వార్తలు షికారు చేస్తున్నాయి. ఇదే నిజమైతే జక్కన్న నుంచి మరో గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ రావడం పక్కా అయిపోయినట్టేనంటున్నారు సినీ జనాలు. ఎస్ఎస్ఎంబీ 29 కోసం రామోజీఫిలిం సిటీలో ఏకంగా రూ.100 కోట్ల ఖర్చుతో భారీ సెట్‌లో షూటింగ్‌కు ప్లాన్ చేస్తున్నారని.. ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఈ సెట్‌లోనే అగ్రభాగం షూటింగ్ జరుగనుండగా.. మిగిలిన భాగాన్ని ఆఫ్రికా, యూరప్‌లో ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.

# హనుమాన్ సీక్వెల్..జై హనుమాన్ !




తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించిన 'హను-మాన్' చిత్రం ఈ సంక్రాంతికి విడుదలై ఎంతగా విజయం సాధించిందో తెలిసిందే! సూపర్ హీరో కథకు ఇతిహాసాన్ని జోడించి ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన ఈ చిత్రానికి కొనసాగింపుగా 'జై హనుమాన్'ను తెరకెక్కించనున్నారు. ఈ చిత్రాన్ని ఉద్దేశించి ప్రశాంత్ వర్మ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సీక్వెల్‌లో తేజ హీరో కాదని తెలిపారు. 'హను-మాన్' సక్సెస్‌లో భాగంగా ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని పంచుకున్నారు. 'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉండబోతోంది. ఈ సీక్వెల్‌లో తేజ సజ్జా హీరో కాదు. 'జై హనుమాన్'లోనూ అతడు హనుమంతుడు పాత్రలో కనిపిస్తాడు. కానీ, ఆ సినిమా హీరో ఆంజనేయ స్వామి. ఆ పాత్రను స్టార్ హీరో చేస్తారు. 2025లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తాం. దీనికంటే ముందు నా నుంచి మరో రెండు చిత్రాలు రానున్నాయి. అందులో ఒకటి 'అధీర'. మరొకటి 'మహాకాళి' అని ప్రశాంత్ వర్మ వెల్లడించారు. రూ.45 కోట్ల బడ్జెట్‌తో 'హను-మాన్' చేశామని చిత్ర బృందం తెలిపింది. విడుదలైన పది రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లు వసూళ్లు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం దేశం మొత్తం వినిపిస్తున్న మాటలు రెండు మాత్రమే అందులో ఒకటి జై శ్రీరామ్ కాగా మరోటి హనుమాన్. మొదటిది అయోధ్యలో రామ మందిర ప్రారంభం, బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా దేశం మొత్తం జై శ్రీరామ్ నామ స్మరణలతో మారుమ్రోగుతుండగా మరోవైపు హనుమాన్ సినిమా ప్రపంచవ్యాప్తంగా అప్రతిహతంగా దూసుకెళుతూ కలెక్షన్ల రికార్డులు సృష్టిస్తుండడంతో పాటు తెలుగు వారి గురించి మరోసారి చర్చించేలా చేస్తోంది. ఇప్పటికి రిలీజైన అన్ని చోట్ల నుంచి సూపర్ పాజిటివ్ తెచ్చుకుంది. గతంలో ఎప్పుడు చూడని రికార్డులను తిరగ రాస్తున్నది. రోజురోజుకు కలెక్షన్లను పెంచుకుంటూ పోతుంది. ఈ హవా మరో వారం పదిరోజులు ఉండేలా కనిపిస్తోంది. ఓవర్సీస్‌లో 4కోట్ల 10 లక్షల బ్రేక్ ఈవెన్‌తో విడుదలైన హనుమాన్ సినిమా ఈరోజు వరకు రూ33 కోట్లకు పైగా కలెక్షన్లు సంపాదించి గుంటూరు కారం వసూళ్లను దాటేసింది.

# బాలయ్యతో పాన్ ఇండియా అతడేనా?



ఇప్పుడే హీరోని కదిపినా అంతా పాన్ ఇండియా సినిమాలే అంటున్నారు. రీజనల్ మార్కెట్ వైపు హీరోలంతగా శ్రద్ధ చూపడం లేదు. కొడితే కుంభ స్థలాన్నే కొట్టాలి అన్న రేంజ్ లో కొత్త కుర్రాళ్లు సైతం అలాంటి అటెంప్ట్ లే చేస్తున్నారు. ఇటీవలే యువ నటుడు తేజ సజ్జ 'హనుమాన్' తో ఇండియానే షేక్ చేసిన సంగతి తెలిసిందే. ఆ సినిమా ఎవ్వరూ ఊహించని విధంగా ఏకంగా200 కోట్ల వసూళ్లు సాధిం చడంతో అంతా స్టన్ అయిపోతున్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆ కుర్ర హీరోకి ఇదెలా సాధ్యమైందంటూ ఒకటే డిస్కషన్ సాగుతుంది. ఇక ప్రభాస్..చరణ్..ఎన్టీఆర్..బన్నీ లాంటి స్టార్లు ఇప్పటికే పాన్ ఇండియాలో లాంచ్ అయిపోయారు. అలాగే సీనియర్ హీరోలైన చిరంజీవి..నాగార్జున...వెంకటేష్ సైతం పాన్ ఇండియాలో సత్తా చాటే ప్రయత్నం చేసారు. ఈ జాబితాలో మిగిలిపోయిన హీరో ఎవరైనా ఉన్నారా? అంటే అది బాలయ్య మాత్రం. ఆయన ఇంకా పాన్ ఇండియా సినిమా తీయలేదు. రీజనల్ మార్కెట్ పైనే దృష్టి పెట్టి సినిమాలు చేస్తు న్నారు. 'అఖండ' తో బుల్లి తెర ద్వారా పాన్ ఇండియాలో కొంత వరకూ రీచ్ అయ్యారు. కానీ థియేట్రికల్ గా మాత్రం ఇంకా ఆ ప్రయత్నం చేయలేదు. ఈ నేపథ్యంలో అందుకు సమయం కూడా అసన్నమైనట్లే కనిపిస్తుంది. బాలయ్య ఏ సినిమా చేసినా తన మార్క్ ఉండేలా చూసుకుంటారు. దీంతో ఆయన పాన్ ఇండియా చేస్తే యువ దర్శకుడు ప్రశాంత్ వర్మతో చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే బాలయ్య విజన్ కి తగ్గట్టు ప్రశాంత్ ఆదిత్య 369 లాంటి సినిమా ఆయనతో చేయాలని అన్నాడు. రఫ్ గా ఓ ఐడియా ఉందని...బాలయ్యని ఎలా ప్రజెంట్ చేయాలో కూడా తనకు ఓ ఐడియా ఉందని..లుక్ కూడా డిజైన్ చేసి పెట్టుకున్నట్లు తెలిపాడు. బాలయ్య కూడా యంగ్ డైరెక్టర్ తో సినిమా చేయడానికి సిద్ధంగానే ఉన్నారు. ఇటీవల రిలీజ్ అయిన 'హను మాన్' తో ప్రశాంత్ వర్మ పేరు పాన్ ఇండియాలో మారు మ్రోగిపోయింది. ఈ నేపథ్యంలో బాలయ్య...ప్రశాంత్ ని వదిలే ఛాన్స్ లేదనిపిస్తుంది. బాలయ్య ఒక్కసారి నమ్మారంటే? మరో విషయం ఆలోచించకుండా ముందుకెళ్లిపోతారు. డైరెక్టర్ కి కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు బాలయ్య కల్పిస్తారు. దీంతో బాలయ్య పాన్ ఇండియాని దాదాపు ప్రశాంత్ తో కన్ఫమ్ చేసుకోవచ్చు అని గట్టిగానే వినిపిస్తుంది.

# జబర్దస్త్ ధనరాజ్ దర్శకత్వంలో రామం రాఘవం




కోలీవుడ్ దర్శకుడు, నటుడు సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'రామం రాఘవం' సినిమాతో టాలీవుడ్ నటుడు ధనరాజ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్ పై ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వీ పొలవరపు నిర్మిస్తున్నాడు. నేడు అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ ను విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్‌ను 22 మంది సినీ ప్రముఖులు విడుదల చేయడం విశేషం. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ గమనిస్తే.. తండ్రి కొడుకులుగా సముద్రఖని , ధనరాజ్ డైనమిక్ గా కనిపిస్తున్నారు. ఇంటెన్స్ తో కూడిన పోస్టర్ కు విశేష స్పందన లభిస్తోంది. ఇదివరకు ఎప్పుడూ చూడని ఒక తండ్రి కొడుకుల కథను అద్భుతంగా తెరమీద ఆవిష్కరిస్తున్నామని దర్శకుడు ధనరాజ్ కొరనాని తెలిపారు.. ఈ సినిమాలో మోక్ష, హరీష్ ఉత్తమన్, సత్య పృథ్వి, శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీను, ప్రమోదిని, రాకెట్ రాఘవ, రచ్చ రవి, ఇంటూరి వాసు, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి విమానం చిత్ర దర్శకుడు శివ ప్రసాద్ యానా కథ ను సమకూర్చగా అరుణ్ చిలువేరు సంగీతం అందిస్తున్నాడు, మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్. దుర్గా ప్రసాద్ ఈ సినిమాకు కెమెరామెన్. హైదరాబాద్, చెన్నై, అమలాపురం, రాజమండ్రి, రాజోలు, పరిసర ప్రాంతాల్లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న 'రామం రాఘవం'తమిళ తెలుగు భాషలలో ఒకేసారి విడుదల కానుంది.

# మా నాన్న ఏడుస్తున్నట్లు బాగా నటిస్తున్నాడు..




బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ మొదటి భార్య కూతురు ఐరా ఖాన్ అందరికీ సుపరిచితమే. ఆమె గత కొద్ది కాలంగా ఫిట్ నెస్ ట్రైనర్ నుపుర్ శిఖరే తో ప్రేమలో ఉంది. ఈ విషయాన్ని ఇంట్లో వాళ్లకు చెప్పి ఇటీవల పెళ్లి కూడా చేసుకున్న విషయం తెలిసిందే. జనవరి 3న మొదట వీరిద్దరూ రిజిస్ట్రేషన్ మ్యారేజ్ చేసుకుని వివాహ బంధం లోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత రాజస్థాన్ ఉదయ్ పూర్‌లో బంధుమిత్రుల నడుమ అట్టహాసంగా మరోసారి గ్రాండ్‌గా పెళ్లి చేసుకున్నారు. అంతేకాకుండా రిసెప్షన్ కూడా చేసుకున్న ఫొటోలను నెట్టింట షేర్ చేశారు. ఈ వేడుకకు అమీర్ ఖాన్, తన మాజీ భార్యలు రీనా దత్తా, కిరణ్ రావుతో పాటు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అమీర్ ఖాన్ ఎమోషనల్ అయిన వీడియో ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా, అమీర్ ఖాన్ వీడియోపై ఐరా ఖాన్ స్పందించింది. " మా నాన్న ఏడుస్తున్నట్లు బాగా నటిస్తున్నాడు. మైక్ దగ్గరగా ఉన్నప్పుడు గట్టిగా ఏడుస్తున్నాడు. మైక్ దూరంగా వెళ్లగానే సైలెంట్ అవుతున్నాడు" అంటూ ఫన్నీగా ఇన్‌స్టాలో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఐరా పోస్ట్ వైరల్ అవుతోంది. ఇదిలా ఉంటే.. ఐరా ఖాన్ భర్త నుపుర్ బాలీవుడ్ సినీ సెలబ్రిటీల్లో పలువురికి ఫిట్ నెస్ ట్రైనర్‌గా వ్యవహరించినట్లు సమాచారం. ఇందులో ముఖ్యంగా ఊర్వశి రౌతేలా, సుస్మితా సేన్ పేర్లు ఎక్కువగా వినిపిస్తున్నాయి.

# పర్‌ఫెక్షన్ వల్ల జీవితంలో కొన్ని కోల్పోవాల్సి వస్తది..

**హింట్ ఇస్తూ సంచలన కామెంట్స్ చేసిన లావణ్య త్రిపాఠి**



టాలీవుడ్ లొట్ట చెంపల ముద్దుగుమ్మ లావణ్య త్రిపాఠి గురించి సుపరిచితమే. ఈ హీరోయిన్ 'అందాల రాక్షసి, భలే భలే మగాడివోయ్, సోగ్గాడే చిన్నినాయనా, దూసుకెళ్తా, ఉన్నది ఒక్కటే జిందగీ, మిస్టర్, మనం, అర్జున గాంఢీవధారి' వంటి సినిమాల్లో అద్భుతంగా నటించి ప్రేక్షకుల మనసులో ఓ ముద్ర వేసుకుంది. లావణ్యను యూత్ ఫేవరేట్ హీరోయిన్‌గా చెప్పుకుంటారు. హద్దులు చెరిపేయకుండా చేసే ఈ బ్యూటీ ఫొటో షూట్లకు ఫ్యాన్స్ ఫిదా అయిపోతారు.ఇక మిస్టర్ సినిమాతో పరిచమైన లావణ్య -మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రేమలో పడిన విషయం తెలిసిందే. వీరి లవ్ పై సోషల్ మీడియాలో పలు రూమర్స్ వచ్చినా ఇద్దరిలో ఏ ఒక్కరూ స్పందించలేదు. సడన్‌గా గత ఏడాది జూన్ లో నిశ్చితార్థం చేసుకుని ఫ్యాన్స్ కు ఒక్కసారిగా షాకిచ్చారు. నవంబరులో వరుణ్ -లావణ్య ప్రేమ చిగురించిన ఇటలీలో కుటుంబ సభ్యుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఏడడుగుల బంధంతో ఒక్కటయ్యారు. అయితే లావణ్య పెళ్లయ్యాక మొదటిసారిగా.. "మిస్ పర్‌ఫెక్ట్" అనే వెబ్ సిరీస్ లో నటించింది. తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మెగా కోడలు లావణ్య త్రిపాఠి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. "ఓటీటీ, సినిమాలు అనే భేదాలు నాకు లేవు. కంటెంట్ బాగుంటే ఏ సినిమాలైనా చేస్తాను. మిస్ ఫర్ ఫెక్ట్ సిరీస్ తో పాటు మరో రెండు మూవీస్ చేస్తున్నాను. నిజజీవితంలో మీరు ఎంత వరకు పర్‌ఫెక్ట్ అని మీడియా వారు ప్రశ్నించగా.. పర్‌ఫెక్షన్ కూడా ఓ సమస్యే. దీనివల్ల చాలా లాస్ అవ్వాల్సి వస్తుంది. వరుణ్ చాలా పర్‌ఫెక్షన్. అతనికి చాలా ఓపిక ఉంటుంది. అలాగే మెగా కోడలి ట్యాగ్‌ను రెస్పాన్సిబిలీటిగా బావిస్తున్నాను. ఆ పిలుపు నాకు చాలా స్పెషల్. కండిషన్స్ విషయానికొస్తే.. అలాంటి, ఇలాంటి పాత్రలు చేయొద్దని నాకు ఎలాంటి కండిషన్స్ లేవు. ఎలాంటి సినిమాలు, క్యారెక్టర్స్ చేయకూడదు.. చేయాలి అనే విషయంలో నా కంటూ క్లారిటీ ఉంది. హద్దులు దాటకుండా మూవీస్ చేస్తాను." అంటూ మెగా చెప్పుకొచ్చింది. ప్రస్తుతం లావణ్య త్రిపాఠి తన కెరీర్‌పై చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. దీంతో మెగా ఫ్యాన్స్ సినిమాల మోజులో పడి.. సమంత బాటలో పోవు కదా? కొంపదీసి హింట్ ఇస్తున్నావా ఏంటి? అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక



# ఉగాది నుంచి నంది అవార్డులు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23: నంది అవార్డులపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా కళాకారులకు ప్రతి ఏటా ఇచ్చే నంది అవార్డులపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. సెక్రటేరియట్ లో రోడ్లుభవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. చిన్న నిర్మాతలు నిర్మిస్తున్న సినిమాల విడుదలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండాచూడాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. నంది అవార్డుల ప్రదానోత్సవంపై త్వరలోనే మంత్రివర్గంలో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రీజినల్ రింగ్‌రోడ్డు అలైన్ మెంట్ ఇష్టమొచ్చినట్లు చేయకుండా... పారదర్శకంగా చేపట్టాలని భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. ఫిలింనగర్ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలన్న ఆయన...సినిమా రంగం అభివృద్ధి కోసం కేటాయించిన భూములనుకాపాడాలని అధికారులను ఆదేశించారు. చిత్రపురి కాలనీలో ప్లాట్ల కేటాయింపులో అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయని, వాటిపై తగిన సమయంలో చర్యలు తీసుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితెలిపారు. సినిమా థియేటర్లలో తినుబండారాలను అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆన్‌లైన్ టికెటింగ్‌పై కమిటీ నివేదిక వచ్చాక నిర్ణయం తీసుకుంటామన్నారు. డ్రగ్స్,వ్యసనాల వ్యతిరేక ప్రచారంలో సినీ ప్రముఖులు పాల్గొనేలా ఒప్పించాలని సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్ కోసం రహదారులు భవనాల శాఖ రూపొందించిన ప్రతిపాదనల పై ఆర్థిక శాఖ ప్రత్యేకప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఫైనాన్స్ జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్, ఇతర అధికా రులు సమీక్షలో పాల్గొన్నారు.వచ్చే ఉగాది నుంచి నందిఅవార్డులను ప్రకటిస్తామని గత నెలలో సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. గతేడాది సీనియర్ నటుడు మురళీ మోహన్ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న ఆయన, నంది అవార్డులపై ప్రదానంపైమాట్లాడారు. తెలుగు ప్రజలంతా ఒక్కటేనన్న కోమటిరెడ్డి, ప్రాం తాలకు అతీతంగా ఉత్తమ నటులకు అవార్డులిచ్చి సత్కరిస్తామన్నారు. నంది అవార్డుల విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి, ఒప్పిస్తానని హామీఇచ్చారు. నటులకు అవార్డులు ఇచ్చి గౌరవించుకో వాల్సిన అవసరం ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీ పరిశ్రమ పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తానని వెల్లడించారు. కొత్త ఏడాది సినీ ప్రముఖులతోప్రత్యేకంగా సమావేశం అవుతామని అన్నారు. నంది అవార్డుల ప్రకటనపై మురళీ మోహన్ లాంటి పెద్దల సలహాలు తీసుకుంటామన్నారు. తెలుగు సినిమా రంగంలో నంది అవార్డుకు ప్రతిష్టాత్మక అవార్డుగాపేరున్నప్పటికీ, ఐదేళ్లుగా దానిపై ఎలాంటి ఊసు లేదు. 2017లో చివరిసారి నంది అవార్డులు ఇచ్చారు. ఆ తర్వాత తెలుగు రాష్ట్రాలు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ రాష్ట్రాలు సినీ,టీవీ, నాటక రంగాలకు అవార్డులు విషయాన్ని పక్కన పెట్టేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నంది అవార్డుల ప్రదానంపై కేబినెట్ లో చర్చిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

# సుభాష్ చంద్రబోస్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



హుస్నాబాద్ యదార్థవాది ప్రతినిధి జనవరి 23: హుస్నాబాద్ పట్టణంలో నేడు సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి అంబేద్కర్ చౌరస్తాలో అన్ని పార్టీల నాయకుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు సుభాష్ చంద్రబోస్ జయంతి జనవరి 23న ప్రభుత్వం అధికార సెలవు దీనంగా ప్రకటించాలని అన్నారు.ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు సుభాష్ చంద్రబోస్ అశయాలను గుర్తు చేసుకుంటూ మాట్లాడుతూ బోస్ కటక్ లో జన్మించి కలకత్తా లండన్ లో విద్యాభ్యాసం చేసి సివిల్ పరీక్షల ఉత్తీర్ణుడై కలకత్తా మేయర్ గా పని చేశారాని స్వతంత్ర పోరాటంలో గాంధీజీ సిద్ధాంతాలకుఆకర్షితుడై మేయర్ పదవికి రాజీనామా చేసి రక్తానికి రక్తం సిద్ధాంతం పేరుతో భారత దేశ జాతీయ సైన్యాన్ని ఏర్పరిచి బ్రిటిష్ వారి మీద ప్రత్యక్ష పోరాటం చేశారు.ఇప్పటికీ ఆయన స్థాపించిన ఆర్మీ పేరుతోనే ఇండియా ఆర్మీ పనిచేస్తుంది. ఇండియా కాంగ్రెస్ అధ్యక్షుడుగా రెండు పర్యాయాలు పనిచేశారు. అండమాన్ నికోబార్ దీవులలో ఆయన పేరు మీద ఒక దీవిని ప్రకటించారు. జనవరి 23 సుభాష్ చంద్రబోస్ జయంతిని కేంద్ర ప్రభుత్వం పరాక్రమ దివస్ గా భారత్ ప్రేమ్ దివస్ గా పిలుస్తుంది. కానీ ఆయనకు గుర్తింపుగా పోస్టల్ స్టాంప్, కరెన్సీ నోట్లపై గానీ ఆయన ఫోటోనుముద్రించి ఆయనకు గౌరవం ఇవ్వలేదన్నరు. గత ప్రభుత్వాలు సుభాష్ చంద్రబోస్ త్యాగాలను రాజకీయ కోణం లోనే చూశాయి. ఈ పార్టీలకు చిత్తశుద్ధిగాఉంటే ఐక్యమత్యంగావచ్చే పార్లమెంటు సమావేశాలలో కనీసం దేశంలో ఒక్క రాష్ట్రానికైనా ఆయన పేరు పెట్టి ఆయన త్యాగాన్ని గుర్తించే అవసరం ఉన్నదన్నరు. హుస్నాబాద్‌పట్టణంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ తప్పకుండా ఏర్పాటు చేయాలని అన్ని పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎలగందుల శంకర్ రైతు సంఘం నాయకులు వేణుగోపాల్ రెడ్డి బిసి సంఘం పట్టణ అధ్యక్షులు కన్ను చొక్కా చారి బిజెపి నాయకులు పోలోజు రాజేందర్ వెంకటేష్ గౌడ్ బీసీ నాయకులు కోడం ప్రభాకర్ శరత్ కనకం వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే సాధన కమిటీ దీక్షలకు తుడుం దెబ్బ సంపూర్ణ మద్దతు

**ఆదిలాబాద్ బంద్ కు పిలుపునిచ్చిన చిరు వ్యాపారులు**
**ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్మికులు కర్షకులు**
**ఆదిలాబాద్ బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన తుడుం దెబ్బ**

ఆదిలాబాద్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 23: ఆదిలాబాద్ నుండి అర్మూర్ వరకు రైల్వే లైన్ పనులు మొదటి పేజ్ లోనే చేపట్టి దీనికి పూర్తి స్థాయి నిధులు కేటాయించాలి అని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గొడం గణేష్ మాట్లాడుతూ... స్వచ్ఛందంగా ఆదిలాబాద్ జిల్లా బందుకు పిలుపునిచ్చిన చిరు వ్యాపారులకు వ్యాపారులకు చాంబర్ ఆఫ్ కామర్స్ కు కార్మిక కర్షక వర్గాల ప్రజలకు ప్రజాసామిక వాదులకు మేధావులకు పేరుపేరునా ఉద్యమ అభివందనాలు తెలిపారు గత అనేక సంవత్సరాల నుండి మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎటువంటి అభివృద్ధికి నోచుకోక విద్య వైద్య ఉపాధి ఉద్యోగులతో పాటు వినియోగదారులు కొనుగోలు శక్తి లేక వ్యాపార అవకాశాలు లేక జీవనం సాగిస్తున్నాం మన బ్రతుకులు అగమ్య గోచరంగా తయారైనవి ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉమ్మడి ఆదిలాబాద్ గుడిహత్నూర్ ఇచ్చోడ నేరడిగొండ నిర్మల్ ప్రాంతాల ప్రజలు వలసకు పోయి బతకడం తప్ప వేరే మార్గం లేదు విద్య వైద్య ఉపాధి అవకాశాలు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టుపక్క కేంద్రీకృతమై ఉన్నాయి ఇక్కడైనా సదుపాయాలు కల్పించాలి లేదా రాజధాని హైదరాబాద్ కు సులభంగా చేరటానికి ప్రయాణ మార్గం ఏర్పాటు చేయాలి దీనికి ప్రత్నయమాయంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆదిలాబాద్ అర్మూర్ రైల్వే లైన్ ద్వారా రవాణా సౌకర్యం కల్పిస్తే దాదాపు ఇక్కడి 50% సమస్యలు తీరినట్లు అవుతాయి ఇక్కడ ప్రజల చీరకాల స్వప్నం రైల్వే లైన్ మార్గం కానీ ప్రతిసారి కేంద్ర ప్రభుత్వం రైల్వే బడ్జెట్ లో మనకు నిధులు కేటాయించడం లేదు ఇప్పుడు పటాన్ చెరువు నాగులపల్లి నుండి అదిలాబాదుకు 317 కిలోమీటర్ల ఫైనల్ లొకేషన్ సర్వే నిర్వహించింది ఈ రైల్వే మార్గంతో మనకు ఎటువంటి ప్రయోజనం లేదు దీని ద్వారా అధిక సమయం అధిక డబ్బులు వృధా అవుతుంది. ప్రభుత్వం ప్రతిపాదించిన పటాన్చెరువు సంగారెడ్డి అల్లాదుర్గం నిజాంసాగర్ బాన్సువాడ బోధన్ వయా నిజాంబాద్ అర్మూర్ వయా నిర్మల్ ఆదిలాబాద్ ఇందులో లైన్ లాస్ అయ్యే



అవకాశం ఎక్కువగా ఉన్నది 576 కోట్ల ప్యాకేజీలు ఆదిలాబాద్ వరకు లైన్ చేరుకునే అవకాశం లేదు ఈ లైన్ ద్వారా సంగారెడ్డి నిజాంబాద్ మెదక్ సిద్దిపేట జిల్లాలకు ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది ఇలాంటి లైన్ ద్వారా 9 గంటల ప్రయాణించాలి అదిలాబాద్ నుండి నాగులపల్లి 317 కిలోమీటర్లు పటాన్చెరువు నుండి హైదరాబాద్ కు 40 కిలోమీటర్లు నాలుగైదు గంటల్లోపు చేరుకోవచ్చు కాబట్టి ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అదిలాబాద్ నుండి అర్మూర్ వరకు రైల్వే లైన్ పనులను వెంటనే చేపట్టి దీనికి పూర్తిస్థాయి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము అదేవిధంగా తేదీ 24.1.2024 రోజున అదిలాబాద్ బందుకు పిలుపునిచ్చిన చిరు వ్యాపారులకు వ్యాపారులకు చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులకు కార్మిక కర్షక వర్గాల ప్రజలకు సబ్ బండ వర్గాల ప్రజలకు మేము కూడా ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ తరఫున సంపూర్ణంగా బందుకు మద్దతు తెలియజేస్తున్నాంఈ యొక్క బందులో అన్ని వర్గాల ప్రజలు మేధావులు ప్రజాస్వామ్యవాదులు బుద్ధి జీవులు కార్మిక కర్షక వర్గాల ప్రజలు ఉద్యోగులు చిరు వ్యాపారులు వర్తక వాణిజ్య వ్యాపారులు ఆదివాసీలు గ్రామ పటైన్లు సార్ మేడిలు ఉద్యోగులు నిరుద్యోగులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని బందును విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ తరుపున కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో గోడం గణేష్ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు,పెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,గోడం రేణుక ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు,ఉయిక ఇందిరామహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు,సోయం లలితజిల్లా ఉపాధ్యక్షురాలు,అత్రం గణపతి డివిజన్ కమిటీ ఉపాధ్యక్షుడు,డిగంబర్ మడవిపట్టణ అధ్యక్షుడు అదిలాబాద్,వేడమ ముకుంద్మావల మండల అధ్యక్షుడు,సీడాం అత్మరం కార్యదర్శి మవాల,పంద్రం గంబిర్ ప్రధాన కార్యదర్శి మవాల,ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందేబ్బ అదిలాబాద్ పట్టణం కమిటీ మరియు మావల మండల్ కమిటీ సభ్యులు అదివాసి ప్రజలు మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు...

# చెరువుల్లో మట్టి తవ్వకాలు.. ప్రాణాలతో చెలగాటాలు..

నెల్లూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23: నెల్లూరు జిల్లా కావలి పరిసర ప్రాంతాల్లోని చెరువులలో ఎలాంటి అనుమతులకు రాత్రులు పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారు. శాసనసభ్యులు ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రధాన అనుచరుడు ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ అధ్వర్యంలో మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. 12 సంవత్సరాల క్రితం కావలి పెద్ద చెరువులో ఎన్ని మంది విద్యార్థులు జల సమాధి అయిన ఘటన మరువకముందే అధికారం పార్టీ నేతలు చేపడుతున్న మట్టి తవ్వకాలు స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పెద్ద చెరువులో మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతానికి ఇరువైపులా రెండు గిరిజన కాలనీలో ఉండడం సుమారు 20 అడుగుల మేర తవ్వుతున్న ఆ గుంతల వలన ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు భయం గుప్పెట్లో బిక్కుబిక్కుమంటున్నారు. మట్టి తవ్వకాలకు ఎవరు అనుమతులు ఇస్తున్నారు.. ఎన్ని క్యూబిక్ మీటర్లుకు అనుమతులు ఇస్తున్నారు.. వారు ఎంత మేర తవ్వేస్తున్నారు అనేటటువంటి కనీస పరిశీలించేందుకు కూడా అధికారులు సాహసం చేయలేనటువంటి పరిస్థితి.. ఆ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులు అధికార పార్టీ నేతలను ఎదిరించలేక మౌనంగా ఉండి పోతున్నారు. గత రాత్రి సిరిపురం చెరువులో మట్టి తవ్వకాలను స్థానిక ప్రజలు అడ్డుకోవడంతో అక్రమార్కులు అక్కడి నుంచి చల్లగా జారుకున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు కళ్ళు తెరిచి అక్రమం మట్టి తవ్వకాలపై ఉక్కు పాదం మోపాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# శంబుదేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ



కొండపాక యదార్థవాది ప్రతినిధి, జనవరి 23: మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో మహిమాన్వితమైన శైవ క్షేత్రం స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని అలయ ప్రాంగణంలో ట్రస్ట్ పాలకమండలి సభ్యుల చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే జాతర మహోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేశామని తెలిపారు. ఫిబ్రవరి 5, 6 , 7 తేదీలలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. చివరి రోజు ఏడవ తేదీన శివపార్వతుల కళ్యాణం నిర్వహించిన అనంతరము మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్షిక బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్ ట్రస్ట్ సభ్యులు నర్రా రాఘవరెడ్డి నూనె కుమార్ యాదవ్ మంచాల కృష్ణమూర్తి అమిరిశెట్టి వెంకటేశం వెంకటరమణ దేశాయిరెడ్డి గోనె శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు మధు పంజా అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తజనసంద్రంగా అయోధ్య



## భారీగా తరలివస్తున్న భక్తులు
## బాలరాముడి కోసం ఉదయం నుంచే క్యూ
## ఉదయం 3లక్షల మందికి దర్శనం

అయోధ్య, : ప్రాణప్రతిష్ట రోజు కేవలం విఐపలకు మాత్రమే దర్శనమిచ్చిన అయోధ్య బాలరముడు మంగళవారం న ఉంచి సామాన్యులకు దర్శనమిచ్చారు. భవ్యమందిరంలో కొలువైన బాలరాముడిని దర్శించుకునేందుకు మంగళవారం భక్తులు పోటెత్తారు. అయోధ్య పురవీధులన్నీ రామభక్తులతో నిండిపోయాయి. శ్రీరాముడి దర్శనానికి సామాన్య భక్తులకు అనుమతి ఇస్తున్నారు. దీంతో తెల్లవారుజామున 3 గంటల నుంచే భక్తులు మెయిన్ గేటు వద్ద బారులు తీరారు. ఉదయం ఏడు గంటల నుంచే భక్తుల్ని నిర్వాహకులు అనుమతిస్తున్నారు. మరోవైపు అలయం బయట భారీగా భక్తుల ఎక్కువగా ఉంది. అవసరమైతే స్వామివారి దర్శన సమయాన్ని పొడిగించాలని రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ యోచిస్తోంది. రామ్ లల్లా దర్శనం కోసం రెండు స్లాట్‌లు కేటాయిస్తున్నట్లు ట్రస్ట్ ప్రకటించింది. ఉదయం 7గం. నుంచి 11.30 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 7 గం. వరకు రెండు దఫాలుగా భక్తులను అనుమతిస్తామని ప్రకటించారు. దీంతో భక్తులు భారీగా తరలివచ్చారు. ఇప్పటికే అయోధ్యలో ఉన్న భక్తులు కాకుండా కొత్తగా వస్తున్న భక్తులతో అయోధ్య కిటకిటలాడింది. ఇకపోతే రామ్‌లల్లాకు రోజుకు అరుసార్లు హారతి నిర్వహిస్తారు.ఇందుకోసం భక్తులకు పాస్‌లు జారీ చేస్తారు. ఇప్పటి వరకు రామ్‌లల్లాకు రోజుకు రెండు హారతులు ఉండేవి. ఇకపై రోజుకు అరు హారతులు ఉంటాయని రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలిపింది. అలాగే రోజుకో వస్త్ర అలంకార విశేషం ఉంటుందని ప్రకటించింది. అంచనాలను నిజం చేస్తూ తొలి రోజునే అయోధ్య రామమందిరానికి భక్తులు పోటెత్తారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఉదయం సమయంలో సుమారు మూడు లక్షల మంది భక్తులు బాలరాముడిని దర్శనం చేసుకున్నారు. అంతే సంఖ్యలో భక్తులు ఆలయం బయట దర్శనం కోసం వేచి చూస్తున్నారు. భక్తులు భారీగా పోటెత్తడంతో అధికారులు రద్దీని నియంత్రించేందుకు ఏకంగా 8 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించాల్సి వచ్చింది. దర్శనాన్ని వాయిదా వేసుకోవాలని కూడా అధికారులు విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తోంది. తెల్లవారుజామున మూడు గంటల నుంచే భక్తులు రామాలయానికి క్యూకట్టారని స్థానికులు తెలిపారు. అయోధ్య వాసులే కాకుండా, పొరుగు జిల్లాలైన లఖ్‌నవూ, బారాబంకీ, గొండా, బహ్రైయిచ్, ఉన్నావ్, గోరఖ్‌పూర్ నుంచి భక్తులు బాలరాముడి దర్శనం కోసం తరలివచ్చారు. ఉదయం ఏడు గంటలకు ఆలయ ద్వారాలు తెరుచుకోగానే భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు అయోధ్యలో ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. భక్తులు వేచి చూసేందుకు ఓ ప్రాంతం సిద్ధం చేశాం. అక్కడి నుంచి క్రమపద్ధతిలో భక్తులను ఆలయంలోకి అనుమతిస్తున్నట్లు అయోధ్య డివిజనల్ కమిషనర్ గౌరవ్ దయాళ్ మీడియాకు తెలిపారు. రద్దీ నిర్వహణ కోసం యూపీ స్పెషల్ ఫోర్సెస్‌కు, ఇతర భద్రతా సిబ్బందికీ ప్రత్యేక సూచనలు చేశామని అయోధ్య ఐజీ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మా బాధ్యత క్రౌడ్ మేనేజ్‌మెంట్ అయినప్పటికీ పోలీసింగ్ విధులు కూడా ఉన్నాయి. అయితే, భక్తులతో కటువుగా ఉండొద్దని సిబ్బందికి సూచనలు ఇచ్చాము. భక్తుల సౌకర్యం కోసం అన్ని చర్యలూ తీసుకుంటున్నాం అని ప్రవీణ్ కుమార్ తెలిపారు. శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ప్రకటన ప్రకారం, భక్తులను ఉదయం 7 నుంచి 11.30 వరకూ దర్శనానికి అనుమతిస్తారు. ఆ తరువాత మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ మళ్లీ దర్శనాలను అనుమతిస్తారు. స్వామి వారికి నైవేద్యంగా భక్తులు పళ్లు, పాలను సమర్పించవచ్చని ట్రస్టు పేర్కొంది. ఆలయ వర్గాలు స్వామి వారికి రోజుకో అలంకరణ చేయనున్నాయి. సోమవారం తెలుపు, మంగళవారం ఎరుపు, బుధవారం ఆకుపచ్చ, గురువారం పసుపుపచ్చ, శుక్రవారం లేత పసుపుపచ్చ, శనివారం నీల వర్ణం దుస్తుల్లో స్వామివారు దర్శనమిస్తారు. ఇక ప్రత్యేక సందర్భాల్లో కూడా బాలరాముడి అలంకరణలో మార్పులు ఉంటయాని ట్రస్టు వారు తమ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

# యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన శీను బాబు



కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 23: రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో యువజన కాంగ్రెస్ జెండా ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సోదరులు దుద్దిళ్ళ శ్రీనుబాబు ఆవిష్కరించారు . కల్వచర్ల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణరెడ్డి, రామగుండం కార్పోరేటర్ కొలిపాక సుజాత మల్లయ్య, యంపిపి ఆరెల్లి దేవక్కకొమురయ్య, యంపీటీసి కొట్టె సందీప్, రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొడ్డ బాపు, ఉప సర్పంచ్ వేము కనకయ్యలతో పాటు పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెమిని గౌడ్, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శి దాసరి మనోజ్, లొంకకేసారం అధ్యక్షులు వీరగోని శ్రీనివా స్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ముచ్చకుర్తి శ్రీనివాస్, గ్రామశాఖ బిసి సెల్ అధ్యక్షులు వీరబోయిన రాజమౌళి గౌడ్, ఉపాధ్యక్షులు మామిడిహరీష్, వార్డు సభ్యులు బూస బాపన్న, ఒర్రె స్వరూప సదయ్య, మంథని రవిందర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసి గంట వెంకటరమణరెడ్డి, మాజీ సర్పంచ్ దేవరామస్వామి, వేముల వెంకటేశ్వర్లు, కన్నూరి శ్రీనివాస్, నాంసాని సందీప్, అనవేని మొగిళి, బండి సంపత్, యండి అలీమ్, రొడ్డ సంపత్, కొంతం బాపు, కాట రాజేందర్ గౌడ్, కన్నూరి రాజేశ్వరి, వేముల శ్రీనివాస్, జంగిలి తిరుపతి, పాలితం సత్యం, బూడిది రాజేందర్, కొట్టె నాగరాజు, జంగిలి సదానందం, కన్నాల సంపత్, సూరం లక్ష్మణ్, బూస వెంకటరమణ, ఆర్ల శ్రావణ్, కందికట్ల శ్రీనివాస్, వేము అంజి, రామగిరి మండల ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.